بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

బదర్
తెలుగు వార పత్రిక
Weekly BADAR Qadian Telugu

సంపుటి 5
సంచిక 44
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**29 అక్టోబర్ 2020, 11 రబీఉల్ అవ్వల్ 1442, హి.ఖ. 29 ఇఖా 1399.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِذَا حُیِّیۡتُمۡ بِتَحِیَّۃٍ
فَحَیُّوۡا بِاَحۡسَنَ مِنۡہَاۤ اَوۡ رُدُّوۡہَا ؕ
اِنَّ اللّٰہَ کَانَ عَلٰی کُلِّ شَیۡءٍ حَسِیۡبًا

తఅనువాదం: ఒకవేళ ఎవరైన నీకు స్నేహా పూర్వకముగా ఏదేని వస్తువును బహుకరించినచో అందుకు ప్రతి ఫలముగా అంతకు మించిన ఉత్తమమైన దానిని బహుకరించుము లేదా అందుకు సమానమైన దానినైన బహుకరించుము. నిశ్చయముగా అల్లాహ్ ప్రతి వస్తువును పరిగణములోకి తీసుకొనును. (నిసా: 87)

## ప్రవక్తలు, సత్యవంతులు, సత్కార్యులు ప్రపంచములో ఏకేశ్వరో పాసానంనకు ఉదాహరణగా నిలుచుటకు వచ్చెదరు.

### ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆరాధనలను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " పవిత్ర ఖుర్ఆన్ చదువి చూడండి, ఇతరులను వదలి పెట్టండి, మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పరిపూర్ణ ఆదర్శప్రాయమైన జీవితంనకు ఉదాహరణ ఈ ప్రపంచములో ఎక్కడా లబభించదు. ఇకపై ప్రళయ కాలం వరకు కూడ లభించదు. ఆధికారం లభించిన తరువాత కూడ వారు ఆరాధనలలోనే అధిక సమయమును వెచ్చించడం మనకు కనిపిస్తుంది. వారు పదే పదే తమను గూర్చి " **ఇన్నమా అనా బషరున్ మిసులుకుం"** ( అల్ కహాఫ్: 111) అని మాత్రమే తెల్పుకునేవారు. చివరికి కలమయే తోహిద్‌లో కూడ వారి భక్తి స్వీకరణకు ఒక భాగముగా చేర్చబడినది. దీనిని స్వీకరించకుండా ఒక ముస్లిం స్వచ్ఛమైన ముస్లింగా పేర్కొనబడడు. అందుకే ఆలోచించుము. మరల ఆలోచించుము. సంపూర్ణ మార్గదర్శకుడి ఆదర్శ ప్రాయమైన జీవనం మనకు ఏ విధమైన గుణపాఠమును నేర్పుచున్నదో ఆలోచించుము. శిఖర స్థాయికి చేరుకున్న కూడ వారు తమ భక్తిలో ఎలాంటి తగ్గుదలను రానివ్వలేదు. అట్టి స్థితిలో మరొకరిలో ఇలాంటి లక్షణాలను ఆన్వేషించడం వ్యర్థ ప్రాయసమే."

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ ఆదేశాన్ని ఇవ్వడం జరిగినది."**ఖుల్ ఇన్ కుంతుం తుహిబ్బునలల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబుకు ములల్లాహ్"** (ఆలే ఇమ్రాన్ : 32) అనగా ఓ ప్రవక్త! నీవు వారికి తెలుపుము. ఒకవేళ మీరు అల్లాహ్‌ను ప్రేమించుచున్నచో నన్ను అనుసరించుము. ఈ అనుసరణ ప్రతి ఫలముగా అల్లాహ్ మిమ్ము కూడ ప్రేమించును. అందుకే అల్లాహ్ ప్రియులుగా మారుటకు హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛతతో అనుసరించినప్పుడే సాధ్యమవునని కూలంకుశంగా అర్థమవుచున్నది. అందుకే గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ప్రవక్తలు, సత్యవంతులు, సత్కార్యులు ప్రపంచములో ఏకేశ్వరో పాసానంనకు ఉదాహరణగా నిలుచుటకు వచ్చెదరు. ఏ వ్యక్తి వారి నిర్దేశిత ప్రామాణికము ప్రకారం నడుచుకొనుటకు ప్రయత్నించకుండా కేవలం వారి సన్నిధిలో మోకరిల్లుచూ, వారినే ఆపదలు తీర్చువారిగా భావించుకొనునో అట్టి వారు దేవున్ని దృష్టిలో ఎన్నడు గౌరవమును స్థాపించుకోలేరు. పైగా వారి ఇమాం వారి పట్ల తీవ్ర అయిష్టతను వ్యక్తం చేయడంను వారు ప్రళయ దినమున చూసెదరు.

(మల్ఫూజాత్, )

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి: మీలో ఏ వ్యక్తి అయినా నాపై సలాంను పంపినచో దానికి బదులిచ్చుటకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపించును. ఫలితముగా నేను సలాంకు సమాధానం ఇచ్చెదను. (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సలాంను పంపినచో ఆ సలాంకు ప్రతిఫలం ఏమి లభించుననగా హుజూర్ (స) స్వయముగా సలాంకు సమాధానం ఇచ్చుటకు వచ్చినంత ప్రతిఫలం లభించును).

హజ్రత్ క ఆబ్ (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలో కూర్చోని ఉండగా మేము ఓ దైవ ప్రవక్తా! మీకు ఏ విధముగా సలాంలు చేయవలనో ఆ విధానం మాకు తెలియును, కాని మీ వరకు దరూద్ ఏ విధముగా చేరవేయవలనో మాకు తెలియదని ప్రశ్నించితిమి. అందుకు వారు (స) మీరు నాపై ఈ విధముగా దురూద్ పంపుమని తెల్పిరి. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్‌పై, ముహమ్మద్ సంతానంపై దురూద్ పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహిం సంతానంపై దురూద్ పంపినావో. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్ పై, ముహమ్మద్ సంతానంపై శుభములను పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై శుభములను పంపినావో. నీవు స్తోత్రములు గలవాడవు, గొప్ప వంతుడవు. **( ముస్లిం కితాబు స్వాలాత్, బాబ్ స్వాలాత్ అలన్నబి, బుఖారి)**

హజ్రత్ ఫజాలా (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తి నమాజ్‌లో దుఆ చేయుచుండగా వినెను. అతడు అల్లాహ్ తాలాను సుత్తించలేదు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపలేదు. ఈ విషయమై వారు (స) ఇట్లు తెల్పిరి: అతడు తొందర పడినాడు, సరైన పద్ధతిలో దుఆ చేయలేదు. వారు (స) ఆ వ్యక్తిని తమ వద్దకు తీసుకొని, మీలో ఎవరైన నమాజ్‌లో దుఆ చేయుచున్నచో ముందుగా అల్లాహ్‌ను సుత్తించుము. ఆ తరువాత ప్రవక్తపై దురూద్ పంపుము. ఆ తరువాత తమ కోరికాను సారం దుఆలు చేసుకొనుము. **(అబూ దావూద్, కితాబు స్వాలాతు, బాబ్ దుఆ)**

## అవిశ్వాసుల ప్రభావం నుండి కాపాడబడుటకు పటిష్టము చేయబడినారని అర్థం.

ముహమ్మద్ కేవలం ఒక ప్రవక్త. నిశ్చయముగా ప్రవక్తలందరు అతని కంటే పూర్వము మరణించిరి. అతడు మరణించినను, లేక నిహతుడైనను మీరు మీ కాలికి బుద్ధి చెప్పి వెనుకకు మరలుదురా?. వెనుకకు మరలినవాడు అల్లాహుకు ఎన్నడు ఎట్టి నష్టము కల్గించలేడు. కృతజ్ఞతా బద్ధులైన వారికి అల్లాహ్ నిశ్చయముగా తగిన ప్రతి ఫలమును ప్రసాదించును.

**విశ్లేషణ:** ఈ సూక్తిలో నిశ్చయముగా హజ్రత్ ఈసా (అ) మరణంను గూర్చి తెలుపబడినది. అనగా ముహమ్మద్ కూడ ఒక ప్రవక్త, ప్రవక్తను మించిన వారెవరు లేరు. వారి (స) కన్న పూర్వము అవతరించిన ప్రవక్తలందరు పరమపదించారు. ఖలా అనే పదము బూత కాలమును గూర్చి ఉపయోగించినచో దాని అర్థం బాట సారులు ప్రయణించినటు వంటి ప్రయాణం కాదు. ఇక్కడ గడిచిపోయారనగా మరణించడం. కావున ఒకవేళ ఈసా అల్లాహ్ ప్రవక్తయే అయినచో తప్పకుండా మరణించి ఉంటాడు. (ఆలే ఇమ్రాన్ :145)

**అనువాదము:** ముహమ్మద్ రసులుల్లాహ్ అతనితో నున్న వారు అవిశ్వాసుల పట్ల చాలా కఠినులు, పరస్పరము అపార దయామయులు, వారిని నీవు రుకూ చేయుచు, సాష్టాంగము చేయుచుండగా చూచెదవు. వారు అల్లాహ్ తోనే అనుగ్రహమును, ప్రీతిని యాచింతురు. సాష్టాంగముల ప్రభావము వలన వారి ముఖములపై వాటి గుర్తుండును. తౌరాత్‌లో నున్న వారి ఉదాహరణ ఇది. బైబిల్‌లో వారి ఉదాహరణ ఇట్లు వివరించబడినది. వారు ఒక పంట చెను వలేనుందురు. అది చిగురించును. తరువాత అది లాగవును. తన కాడపై నిలబడును. వీటి వలన అవిశ్వాసులకు ఆగ్రహము తెప్పించుటకు వ్యవసాయదారులను సంతోష పెట్టును. వారిలో విశ్వసించి, సత్కర్మలు చేసిన వారిపై అల్లాహ్ క్షమాగుణంను కురిపించునని, గొప్ప ప్రతి ఫలమును ఒసంగునని వాగ్దానము చేసియున్నాడు.

**(11వ పేజిలో చదువుము)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్‌రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ ఉద్దేశము

======== ========

అల్లాహ్ తాలా అతని దూతలు దైవప్రవక్తను దీవిస్తున్నారు. (కావున) ఓ విశ్వాసులారా! మీరు కూడ అతను శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలి అని (దైవాన్ని) ప్రార్థించండి. (అల్ అహ్‌జాబ్: 57)

అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదు మ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదు మ్మజీద్.

అల్లాహ్ తాలా మార్గదర్శనమే లేకపోతే ఈ ప్రపంచములో మానవ జీవనము సన్మార్గములో సవ్యంగా సాగడం సాధ్యపడేది కాదు. మానవునికి సన్మార్గం చూపడం కోసం అల్లాహ్ తాలా తన గ్రంథమును అవతరింపజేసినప్పటికి ఆ గ్రంథములోని ఆదేశాలను నిర్దేశాలను విపులీకరించి వాటికనుగుణంగా తమ వ్యక్తిగత జీవితమును గడిపి, దైవానుగ్రహముతో తాము స్థాపించినటువంటి సమాజాన్ని సవ్యంగా నడిపించడం కోసం, ప్రవక్తలను, సందేశహరులను, మహాపురుషులను, యుగ పురుషులను అవతరింప జేయడం జరిగినది.

దైవాదేశములను క్రియారూపకంలో ఆచరించి చూపే శక్తి సామర్థ్యములు ఈ సృష్టిలో కేవలం మానవునికి మాత్రమే ఉన్నాయి. అందుచేతనే అల్లాహ్ తాలా మానవ అవసరాలకు వారి స్వభావం, ప్రవృత్తి ఉద్రేకాలు, ఉద్వేగాలు, మొ॥లగు అంశాలకు అనుకూల గుణములున్న మానవునినే ఆది నుండి ప్రవక్తగా నియమించి వారిని ఆదర్శ ప్రియులుగా, ఆచరణయోగ్యులుగా పేర్కొనడం జరుగుచున్నది.

మానవ చరిత్ర ఎంత పురాతనమైనదో ప్రవక్తల ఉనికి కూడ అంతే ప్రాచీనమైనది. మానవుడు ఈ భూమండలంపై కాళు మోపినప్పటి నుండి ప్రవక్తల పరంపర కొనసాగుతూనే వున్నది. ప్రతి జాతి, ప్రతి కులం, ప్రతి దేశంలో ప్రవక్తలు అవతరించి వారి వారి భాషలలో వారి వారి జాతులకు, వారి వారి కులములకు దైవవాణి ఆధారముగా సంబోధించడం జరిగినది. అందులకు ఉదాహరణగా హజ్రత్ ఆదం అలైహిస్సలాం మొదలు హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) వరకు కొనసాగిన పరంపరయే నిదర్శనం.

ఇందుమూలముగనే సృష్టికి తల మానికమైన మానవ జాతి నుండి ప్రవక్తల పరంపరను కొనసాగించిన విషయమును అల్లాహ్ తాలా ఖుర్ఆన్ గ్రంథములో ఈ విధముగా వివరించడం జరిగినది.

అల్లాహ్ తాలా యావత్ ప్రపంచము నుండి హజ్రత్ ఆదంను, నూహ్‌ను, ఇబ్రాహీమ్ కుటుంబమును, ఇమ్రాన్ కుటుంబమును (దైవ దౌత్యం కోసం) ప్రత్యేకముగా ఎన్నుకున్నాడు, వారిలో కొందరు కొందరి సంతానం. దేవుడు సమస్తం వినేవాడు, సర్వం ఎరిగినవాడు.

(ఆలె ఇమ్రాన్ : 33-34)

అట్టి వారిలో సర్వోన్నత, ప్రవక్తల నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ప్రపంచ మానవులంత నాగరికత రీత్యా ఒకే సమాజముగా రూపొందుతున్న తరుణంలో అవతరించి ప్రపంచ నలుమూలలకు ఏకేశ్వరుని ఆరాధనతో పాటు ఇస్లాం యొక్క ఉత్తమమైన ఉన్నతమైన విద్యను వారి పరిశుద్ధమైన శక్తి సామర్థ్యములతో అతి తక్కువ కాలంలో వ్యాపింపజేసిన మహోన్నతుడు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా పదవిని మరియు బాధ్యతలను గూర్చి అల్లాహ్ తాలా ఖుర్ఆన్ గ్రంథములో ఈ విధముగా సూచించడం జరిగినది.

విశ్వాసులలోనే ఒకరికి సమున్నతస్థాయిని కల్పించి ప్రవక్తగా పంపి, అతనిచే సూక్తులను వారి కొరకు చదివించి, వారిని పవిత్రీకరించి వారికి పవిత్ర గ్రంథమును బోధించి, వారికి జ్ఞానమును అందించి అల్లాహ్ గొప్ప ఉపకారమునే చేసెను. ఇంతకు పూర్వము వారందరు నిశ్చముగా దిక్కుతోచని స్థితిలో నుండిరి. (ఆలె ఇమ్రాన్:165)

అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణను గూర్చిన ముఖ్యోద్దేశాలను ఖుర్ఆన్ మజీద్‌లో జుమా అధ్యాయముతో పాటు అనేక చోట్ల కూడ పేర్కొనడం జరిగినది. ఈ విధముగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రను క్షుణ్ణముగా పరిశీలించినట్లయితే వారు కేవలం మనకు దైవవాణిని అందజేసే సందేశహరునిగానే కాక, దాని వ్యాఖ్యానకర్తగా, గురువుగా, బోధకుడిగా మరియు దైవాదేశములను ఆదేశించే అధికారిగా దైవ శాసనములకు అనుగుణముగా తీర్పు చెప్పే న్యాయాధిపతిగా, మానవ జీవితంలో మానసిక ఆధ్యాత్మిక పరంగా మంచి శిక్షణను ఇచ్చే పవిత్ర శిక్షకుడిగా దర్శనమిస్తూ వారి జీవితమునే మనకు "ఆదర్శప్రాయముగా" అందజేయడం జరిగినది.

ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా ఖుర్ఆన్ మజీద్‌లో ఈ విధముగా పేర్కొనడం జరిగినది.

అల్లాహ్‌తో, పరలోక దినముతో కలియు నమ్మకమున్న వారి కొరకు, అల్లాహ్‌ను చాలా స్తుతించు వారి కొరకు, అల్లాహ్ ప్రవక్త వద్ద ఒక ఉత్తమ నిదర్శనము గలదు. (వారు దానిని అనుసరించవలెను)

(అల్ అహ్‌జాబ్ : 22)

అల్లాహ్ తాలా తమ దైవదౌత్యం కొరకే ప్రవక్తలను సృజనాత్మకముగా తయారు చేయడం జరుగుతుంది. కావున వారికి అత్యంత పరిశుద్ధమైన స్వభావమును అనుగ్రహించడం జరుగుతుంది. వారు సాధారణ మానవుని వలె కన్పించినప్పటికి వారు పరిణతి చెందిన మహోన్నతులు, సత్యాసత్యములో విచక్షణ చేయగల ప్రకృతి సిద్ధమైన లక్షణంతో పాటు శారీరకముగా, మానసికముగా, ఆధ్యాత్మికముగా పరిపూర్ణులు, అందువలనే అల్లాహ్ తాలా వారి ఈ ప్రవృత్తిని వృద్ధి పరుస్తు జ్ఞాన, మార్గదర్శన, నిర్ణయ మొ॥ శక్తులను స్పష్టం చేసే కాంతిని విశేష గుణముగా ప్రసాదించడం జరుగుతుంది.

అందులకే వారు ఈ కాంతి ద్వారా యదార్థాన్ని వీక్షించి నిజాన్ని గ్రహించి, జీవనపు అవకతవకల గజిబిజిలో మానవులకు సన్మార్గం చూపుతు దైవదౌత్య కార్యభారాన్ని సవ్యంగా నిర్వహించగలుగుతు దైవ గ్రంథ ఉద్దేశాన్ని ప్రజలకు సక్రమముగా తెలియజేస్తూ దైవానుసారం జనుల స్వరూప స్వభావాల్ని చక్కదిద్దుతూ సత్యసమాజాన్ని నెలకొల్పుతు ఎన్నో మహత్తర కార్యాలను చేసి చూపుతారు.

ఈ భూమండలం పైన కొనసాగిన ప్రవక్తల పరంపరలో ఇప్పటి వరకు అత్యంత కాంతిని దైవం నుండి పొందిన ప్రవక్త కేవలం మహనీయుడైన ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే. అందు చేతనే అల్లాహ్ తాలా ఖుర్ఆన్ మజీద్‌లో వీరిని గూర్చి "నూరున్ అలా నూర్" అనే బిరుదుతో స్మరించడం జరిగినది. అంతే కాకుండా ఈ కాంతితో అసంఖ్యాక కాంతిలీనే దివిటలను కూడ తయారు చేసే శక్తి సామర్థ్యములు మన ప్రవక్త గారికి ఉన్న విషయం. అందులకే వారి సమాజం నుండి ఎవరైన కూడ వారిని సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరించినట్లయితే అందుకు ప్రతిఫలముగా ఆ దివ్యమైన కాంతి నుండి కొంత మేరకు ప్రసాదముగా లభించును కూడ. ఇట్టి ఘనత నేటి వరకు కేవలం ఇస్లాంను స్థాపించిన మహాఘనుడు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికే దక్కడం విశేషం.

ఇందుమూలముగా అల్లాహ్ తాలా దివ్యఖుర్ఆన్ గ్రంథములో ఈ విషయమును గూర్చి ఈ విధముగా తెలియజేసెను.

అల్లాహ్‌కు, అతని ప్రవక్తకు ఎవరు విధేయులో వారు అల్లాహ్ అనుగ్రహమును పొందిన వారిలో ఒకరగుదురు. అట్టి అనుగ్రహమును పొందినవారు ప్రవక్తలు, సత్యమూర్తులు, ఆత్మార్పణము చేసికొన్నవారు, ధర్మమూర్తులు. వీరే పరమ స్నేహితులు. ఇది అల్లాహ్ అనుగ్రహము. అల్లాహ్ సర్వజ్ఞుడు. (అన్నిసా : 70,71)

ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞలను పాటించుచు ఇస్లాం శాంతి సందేశాన్ని ప్రపంచ నలు మూలలకు అందించే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! (ఆమీన్.) ✡✡✡

# జుమా ప్రసంగము

ఒక రోజు ఉదయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బిలాల్ రజిను పిలిపించి, ఓ బిలాల్! నిన్న సాయంత్రము నేను స్వర్గ విహారము చేయుచున్నప్పుడు నేను నా కన్న ముందు నీ కాలి అడుగుల శబ్దంను విన్నాను. నీవు స్వర్గంలో ఏ కారణం చేత నా కంటే ముందు ఉంటావు? అని ప్రశ్నించగా, హజ్రత్ బిలాల్ రజి "నేను అజాన్ ఇచ్చిన వెంటనే రెండు రకాతుల నఫిల్ నమాజ్ సల్పుతుంటాను, నా వజూ ఎప్పుడు విరిగిపోయినను వెంటనే వజూ చేసుకుంటాను" అని సమాధానం ఇచ్చారు.

బిలాల్ బిన్ రబాహ్ రజి..... ఉమయ్యా బిన్ ఖలఫ్ యొక్క నిగ్రోజాతికి చెందిన బానిస. ప్రస్థానం చేసిన తరువాత మదీనాలో అజాన్ ఇచ్చు బాధ్యత వారికే అప్పగించబడింది. కాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత వారు అజాన్ ఇవ్వడంను వదిలివేశారు.

ఒకసారి ఉమర్ రజి హజ్రత్ అబూబకర్ విశిష్టతలను కొనియాడుతూ హజ్రత్ బిలాల్ రజి వైపు సంజ్ఞ చేస్తూ ఇలా అన్నారు: ఈ బిలాల్ రజి మన నాయకుడు. వీరు హజ్రత్ అబూబకర్ రజి సత్కార్యములలో ఒక సత్కార్యమునకు చిహ్నము.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: బిలాల్ రజి చాలా మంచివారు. ముఅజ్జిన్‌లందరికి వారు నాయకులు. వారిని అనుసరించు వారు కేవలం ముఅజ్జిన్‌లే కాకుండా ప్రళయ దినమున కూడ పొడుగాటి మెడలు గల ముఅజ్జిన్‌లుగా కనబడుతారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: బిలాల్ రజితేనె టీగలాంటి వాడు. తేనె టీగ తియ్యని పూల మకరాందాలను, చెట్ల తోలు విష రసాయన పదార్థాలను సేకరించి తేనెగా జమా చేసినప్పుడు అది మొత్తం తియ్యగా మారుతుంది. మధురముగా ఉంటుంది.

హజ్రత్ బిలాల్ రజి నిగ్రో జాతికి చెందినవారు. అరబి భాష వారికి వచ్చేది కాదు. అరబిలో మాట్లాడుతున్నప్పుడు చాలా తప్పిదాలు పలికేవారు. ఉదాహరణకు నిగ్రో జాతి వారు షీన్ అనే పదాన్ని సీన్ అని పలుకుతారు, బిలాల్ రజి అజాన్ ఇస్తున్నప్పుడు అష్‌హదు కు బదులుగా అస్‌హదు అని పలికేవారు. అందువలన అరబ్ ప్రజలు నవ్వుకునేవారు.

ఈ వాఖ్యము ద్వారా బిలాల్ రజిఅర్థం చేసుకున్నది ఏమిటంటే, నేను ఇతర జాతికి చెందిన వాడనైనను, మానవ జాతి పరిధి నుండి వెలివేసిన జాతి వాడిని అయినను, బానిస జాతికి చెందిన వాడినైనను హుజూర్ (స) మనస్సులో నా పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉన్నాయని అర్థం చేసుకున్నారు. ఇతర జాతికి చెందిన వాడినైనను, బానిసలుగా కొనసాగు తెగకు చెందిన వాడనైనను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ప్రేమిస్తున్నారు, నన్ను అభిమానిస్తున్నారు అని అర్థం చేసుకున్నారు.

ఈ ఉదాహరణలే నేడు కూడ మనలో ప్రేమాభిమానాల అంకిత భావాలను నెలకొల్పుతున్నాయి. సోదరభావాలను ఏర్పర్చుతున్నాయి. ఆ ఉ దాహరణలు బానిసపు సంకెళ్ళను త్రెంచి వేస్తున్నాయి. కావున దైవ ఏకత్వంపై స్థిరముగా ఉండడంలో, అభిమాన అరబ్ ప్రవక్త (స) గారి నడవడికను అనుసరించడంలోనే నేడు మనకు మోక్షం లభిస్తుంది. అల్లాహ్ తఆలా మనందరికి ఇందుకు అవకాశంను కల్పించుగాకా!

ఇప్పుడు నేను మృతి చెందిన కొందరి జనాజ నమాజ్ చదివిస్తాను. వీరిలో మొదటి ప్రస్తావన మౌలానా తాలిబ్ యాఖూబ్ తండ్రి తయ్యబ్ యాఖూబ్ ముబల్లిఘ్ సిల్సిలహ్ ట్రీని డాడ్ దన్టూ బాగూకా గారిది. వీరు 8 సెప్టెంబర్ తేదీన 63 సంవత్సరముల వయసులో మృతి చెందారు. రెండవ జనాజ గౌ॥ ఇంజనీర్ ఇఫ్తిఖార్ అలీ ఖురైషి గారిది. వీరు గతంలో మాజీ వకీలుల్ మాల్ సాలిస్, నాయిబ్ సదర్ మజ్లిస్ తహ్‌రీకె జదీద్‌గా కూడ వుండిరి. వీరికి అల్లాహ్ సుదీర్ఘ ఆయువు ప్రసాదించెను. జూన్ 3వ తేదీన 99 సంవత్సరముల వయసులో మృతి చెందారు. మరొక జనాజ ముహమ్మద్ మన్సూర్ అహ్మద్ గారి కుమారులైన గౌ॥ తాహిర్ అహ్మద్ నాయిబ్ నాజిర్ బైతుల్ మాల్ ఖాదియాన్ గారిది. వీరు 28 మే తేదీన కాలేయములో క్యాన్సర్ అయినందుకు 57 సం॥ల వయసులో నూర్ ఆసుపత్రి ఖాదియాన్‌లో మృతి చెందారు. మరో జనాజ మిర్జా ఖలీల్ అహ్మద్ బేగ్ ఉపాధ్యాయులు ఇంటర్నేషనల్ జామిఅహ్ ఘనా గారి కుమారులైన చిరంజీవి అఖీల్ అహ్మద్‌ది. అఖీల్ అహ్మద్ పాకిస్తాన్ వెళ్ళి వుండెను. అక్కడ Yolk sac tumer అని తేలినది. కొద్ది పాటి అనారోగ్యము తర్వాత 13 సం॥ల వయసులో మృతి చెందెను. انا للہ وانا الیہ راجعون

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 25 సెప్టెంబర్ 2020, (25 తబూక్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ.

హజ్రత్ బిలాల్ రజియల్లాహు తఆలా అన్‌హు గారి ప్రస్తావన కొనసాగుతుంది. ఈ క్రమంలో ఒక కథనమును అబ్దుల్లాహ్ బిన్ బురీదహ్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెల్పినారు. ఒక రోజు ఉ దయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బిలాల్ రజిను పిలిపించి, ఓ బిలాల్! నిన్న సాయంత్రము నేను స్వర్గ విహారము చేయుచున్నప్పుడు నేను నా కన్న ముందు నీ కాలి అడుగుల శబ్దంను విన్నాను. నీవు స్వర్గంలో ఏ కారణం చేత నా కంటే ముందు ఉంటావు? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ బిలాల్ రజి "నేను అజాన్ ఇచ్చిన వెంటనే రెండు రకాతుల నఫిల్ నమాజ్ సల్పుతుంటాను, నా వజూ ఎప్పుడు విరిగిపోయినను వెంటనే వజూ చేసుకుంటాను. పైగా రెండు రకాతుల నమాజ్ సల్పడంను నేను అల్లాహ్ వైపు నుండి నాకు లభించిన ఒక వరంగా భావిస్తున్నాను" అని సమాధానం ఇచ్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బహుశా ఈ కారణమే అయి ఉండవచ్చునని తమ అభిప్రాయాన్ని తెలియపర్చారు. (సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ అత్తయతు అలా ఖసర్ మర్బఅ.. హదీస్ 3689)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రోజు ఫజర్ నమాజ్ సమయంలో " బిలాల్ నీవు ఇస్లాంను స్వీకరించిన తరువాత అన్నిటి కంటే గొప్ప విశ్వస నీయమైన ఆచరణ ఏదైన చేసినచో చెప్పుము?, ఎందుకనగా నేను స్వర్గములో నా కంటే ముందు నీ అడుగుల సవ్వడిని విన్నాను" అని హజ్రత్ బిలాల్ రజిను ప్రశ్నించారు. అందుకు హజ్రత్ బిలాల్ రజి "నేను రాత్రి వేళ లేదా పగలు వేళలో ఎప్పుడైన వజూ చేసుకున్నను

వెంటనే నా శక్తి మేరకు నఫిల్ నమాజ్ సల్పుతుంటాను. అంతేగాని నేను మరెలాంటి గొప్ప కార్యములు చేయలేదు" అని సమాధానం ఇచ్చారు. ఇది బుఖారికి చెందిన కథనము. (సహి బుఖారి, కితాబుల్ తహజ్జుద్, బాబ్ ఫజలుత్తహూర్ బిలైల్ వన్నహార్, హదీస్ 1149).

ఇక్కడ ఇలా పేర్కొనబడిన హదీస్ ఆధారముగా హజ్రత్ బిలాల్ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే గొప్పవారని అర్థం కాదు. ఇది కేవలం వారి పవిత్రత, వారి గోప్య ఆరాధనల వలన అల్లాహ్ తాలా వారికి చేకూర్చినటు వంటి గొప్ప స్థాయి మాత్రమే. ఈ కారణం చేతనే వారు ఈ ప్రపంచములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను వెన్నంటి ఉన్నట్లే స్వర్గంలో కూడ వెన్నంటి ఉన్నారు. గత కథనములో కూడ ఒక ప్రస్తావన వచ్చినది. పండుగ రోజున హజ్రత్ బిలాల్ రజి భర్ఛీ తీసుకొని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్లలం ముందు నడిచేవారు. ఆపై ఖిబ్లా దిశలో భర్ఛీని నాటేవారు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ నమాజ్ చదివించేవారు. మొత్తానికి వారి పవిత్రత మరియు వారి ఆరాధనల కారణంగా వారికి దక్కిన ఈ గౌరవంను స్వర్గంలో కూడ అల్లాహ్ తఆలా స్థిరపర్చినాడు. పైగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా చేర్చినాడు. ఈ విషయాన్ని అల్లాహ్ తఆలా ఒక దృశ్యం ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చూపించినాడు.

మరొక కథనములో ఈ విధముగా గలదు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఒక రాత్రి నన్ను స్వర్గ విహారానికి తీసుక వెళ్ళినప్పుడు నేను నా ముందు అడుగుల అలికిడిని విన్నాను. అప్పుడు ఓ జిబ్రాయీల్! ఈ అడుగుల అలికిడి ఎవరివి? అని ప్రశ్నించగా, జిబ్రాయీల్ ఇవి బిలాల్ రజి అడుగుల శబ్దం అని సమాధానం ఇచ్చాడు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. నేను బిలాల్ రజి తల్లి కడుపు నుండి జన్మించినచో ఎంత బాగుండేదో!, బిలాల్ రజి తండ్రి నా తండ్రి అయినచో ఎంత బాగుండేదో!, అప్పుడు నేను కూడ బిలాల్ రజి వలే ఉండేవాడిని అని ఆలోచించారు. (మజ్మఅ అజ్జవాయిద్ వ మున్బిఉల్ ఫవాయిద్, సంపుటి 9, పుట 363, కితాబుల్ మనాకిబ్, బాబ్ ఫజ్లు బిలాల్ అల్ ముఅజ్జిన్ రజి, హదీస్ 15635) బిలాల్ రజికు ఎంత గొప్ప స్థానము ఉన్నదో చూడండి. ఒక సమయంలో బిలాల్ రజిను అధముడిగా భావించి ప్రజలు రాళ్ళపై నుండి లాక్కెళ్ళేవారు. కాని ఇక్కడ బహుశా నేను బిలాల్ రజిను అయినచో ఎంత బాగుండేదో అని హజ్రత్ అబూబకర్ రజి ఆకాంక్షిస్తున్నారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ప్రారంభ కాలపు అనుచరులను గూర్చి ప్రస్తావించుతూ ఒక చోట ఇలా వ్రాసారు: బిలాల్ బిన్ రబాహ్ రజి..... ఉమయ్య బిన్ ఖలఫ్ యొక్క నిగ్రోజాతికి చెందిన బానిస. ప్రస్థానం చేసిన తరువాత మదీనాలో అజాన్ ఇచ్చు బాధ్యత వారికే అప్పగించబడింది. కాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత వారు అజాన్ ఇవ్వడంను వదిలివేశారు. కాని హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో సిరియాను జయించినప్పుడు ఒకసారి హజ్రత్ ఉమర్ రజి కోరిక మేరకు మరల వారు అజాన్ ఇచ్చారు. అప్పుడు అందరికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలము గుర్తుకు వచ్చినది. ఫలితముగా స్వయముగా వారు మరియు హజ్రత్ ఉమర్ రజి మరియు అక్కడ ఉన్నటు వంటి ఇతర అనుచరులు వారి గొంతులే బొంగురు పోయే విధముగా ఏడ్చినారు. హజ్రత్ ఉమర్ రజికు హజ్రత్ బిలాల్రజి పట్ల ఎంత ప్రేమ ఉండేదనగా, హజ్రత్ బిలాల్ రజి మృతి చెందినప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఈ రోజు ముసల్మానుల నాయకుడు మృతి చెందినాడని అన్నారు. ఒక పేద నిగ్రో జాతికి చెందిన బానిసను గూర్చి ఒక గొప్ప చక్రవర్తి పలికిన మాటలు ఇవి.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), పుట 124-125).

ఒక సందర్భములో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి అహ్మదియ్య మహిళలను ఉద్దేశిస్తూ చేసిన ప్రసంగంలో ఇలా అన్నారు: ఈ పవిత్ర ఖుర్ఆన్ సూక్తిలో అనగా, **అల్ మాలు వల్ బనూన జీనతుల్ హయాతి ద్దునియా వల్ బాఖియాతు స్సాలిహాతు ఖైరున్ ఇంద రబ్బిక సవాబన్ వ ఖైరున్ అమల** ను విశ్లేషిస్తూ మరియు హజ్రత్ బిలాల్ రజిను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెల్పినారు: " ఒకే వస్తువు జ్ఞాపకార్థంగా మిగిలి ఉండును. అది అల్ బాఖియాతు స్సాలిహాతు అనగా దేవుని ప్రీతి కొరకు చేయునట్టి కార్యములే జ్ఞాపకార్థంగా మిగిలిపోవును." మరల వారురజి ఇలా అన్నారు. "ఈ రోజు అబూహురైరహ్ రజి సంతానం ఎక్కడ ఉన్నది?, వారి ఇళ్ళు, వారి ఆస్తులు ఎక్కడ ఉన్నాయి?. " సంతానం ఉన్నదా? లేదా? అనే విషయం కూడ మనకు తెలియదు. "కాని మనం వారి సంతానాన్ని చూడకున్నను, వారి ఇళ్ళను చూడకున్నను, వారి ఆస్తులను చూడకున్నను వారి పేరును గుర్తు చేసుకున్నప్పుడు హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ తఆలా అన్హు అని గుర్తు చేసుకుంటాము. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పినారు: "కొన్ని రోజుల క్రితం ఒక అరబ్బుడు వచ్చాడు. ఆపై అతడు తాను బిలాల్ రజి సంతానానికి చెందిన వాడినని పరిచయం చేసుకున్నాడు. అతడు సత్యము పలుకుచున్నాడా? లేదా? తెలియదు. కాని మొత్తానికి నా మనస్సు మాత్రం అతనిని గట్టిగా ఆలింగనం చేసుకోవాలని ఆశించినది. ఎందుకనగా, ఇతడు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్లో అజాన్ ఇచ్చినటు వంటి వ్యక్తి సంతానానికి చెందినవారు. నేడు బిలాల్ రజి సంతానం ఎక్కడ ఉన్నది? అనే విషయం ఎవరికి తెలియదు." వారి సంతానం ఉన్నదా? లేదా?. ఉన్నచో ఎక్కడ ఉన్నది? అనే విషయం నేడు ఎవరికి తెలియదు. "వారి ఇళ్ళు ఎక్కడ ఉన్నది?." వారి ఇళ్ళను గూర్చిన సమాచారం మనకు తెలియదు. "వారి ఆస్తులు ఎక్కడ ఉన్నాయి? అనే విషయం కూడ ఎవరికి తెలియదు. కాని వారు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్లో అజాన్ ఇచ్చిన విషయం మాత్రం అందరికి గుర్తున్నది. ఇకపై కూడ అందరికి గుర్తుంటుంది." (మస్తూరాత్ సే ఖితాబ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 16, పుట 457-458).

ఇవే జ్ఞాపకార్థంగా గుర్తు ఉండే అటువంటి సత్కార్యములు.

హజ్రత్ బిలాల్ రజి 44 హదీస్లను ఉల్లేఖించారు. సహియైన్లో నాలుగు కథనాలు పొందుపర్చబడ్డాయి.

(సేర అల్లాముల్ నబలా లిల్ ఇమామ్ జహబి, సంపుటి 1, పుట 360, బిలాల్ బిన్ రబాహ్ ముఅస్ససతు రిసాలతు 2014).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: స్వర్గం ముగ్గురు వ్యక్తులను కలవడానికి ఉత్సాహంగా ఉంది. వారు అలీ రజి, అమ్మార్ రజి, బిలాల్ రజి. (సేర అల్లాముల్ నబలా లిల్ ఇమామ్ జహబి, సంపుటి 1, పుట 360, బిలాల్ బిన్ రబాహ్ ముఅస్ససతు రిసాలతు 2014).

ఒక సారి హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూబకర్ రజి విశిష్టతలను గూర్చి ప్రస్తావించుచున్నారు. హజ్రత్ అబూబకర్ విశిష్టతలను కొనియాడుతూ హజ్రత్ బిలాల్ రజి వైపు సంజ్ఞ చేస్తూ ఇలా అన్నారు: ఈ బిలాల్ రజి మన నాయకుడు. హజ్రత్ అబూబకర్ విశిష్టతలను కొనియాడుచున్న సమయంలో హజ్రత్ బిలాల్ రజి కూడ అక్కడే కూర్చుని ఉన్నారు. అందువలన ఉమర్ రజి వారి వైపు సంజ్ఞ చేస్తూ ఇలా అన్నారు. వీరు మన నాయకులు. వీరు హజ్రత్ అబూబకర్ రజి సత్కార్యములలో ఒక సత్కార్యమునకు చిహ్నము. (తారీఖే దమిష్క్ అల్ కబీర్ లి ఇబ్నే అసాకర్, సంపుటి 10, పుట 363, జికర్ మిన్ అస్మా బిలాల్ బిన్ రబాహ్, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 2001). ఎందుకనగా హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ బిలాల్ రజిను కొనుగోలు చేసి బానిసత్వం నుండి విముక్తిని కల్పించారు.

ఆయిజ్ బిన్ ఉమర్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ సల్మాన్రజి, హజ్రత్ సుహైబ్ రజి, హజ్రత్ బిలాల్ రజి ఒక చోట కూర్చొని ఉండగా వారి వద్దకు అబూసుఫ్యాన్ వచ్చాడు. అప్పుడు ఆ ముగ్గురు ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! దేవుని ఖడ్గాలు దేవుని శత్రువుల మెడలపై సరిగా పడలేదు. కథకుడు మరల

ఇలా తెల్పినాడు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఆ ముగ్గురితో మీరు ఖురైష్‌ల నాయకుడిని గూర్చి ఇలా మాట్లాడుచున్నారా? అని మందలించెను. ఆ ముగ్గురు అనుచరులు మనం శత్రువులతో సరైన విధముగా ప్రతీకారం తీర్చుకోలేదు అని చర్చించుకొనుచుండగా వారి మాటలను విన్నటు వంటి హజ్రత్ అబూబకర్ రజికు బాధ కల్గింది. అందుకే వారు ఖురైష్‌ల నాయకుల గూర్చి మీరు ఇలా మాట్లాడుకుంటున్నారా? అని మందలించారు. ఆ తరువాత వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు జరిగిన విషయాన్ని తెల్పినారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అబూబకర్ ! బహుశా నీవు వారి మనస్సును బాధించినట్లు ఉన్నావు?. ఒకవేళ నీవు వారి మనస్సును బాధించినచో నిశ్చయముగా నీవు నీ దేవున్ని బాధించినవాడవు అవుతావు అని హెచ్చరించెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయంను గూర్చి తెలియజేసినచో హుజూర్ (స) వారిని అలా చర్చించుకోకుండా అడ్డుకుంటారు అని హజ్రత్ అబూబకర్ రజి భావించారు. కాని అది తిరిగి వారిపైనే పడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని నీవు బాధించావు అని తెలియ జేశారు. హజ్రత్ అబూబకర్ రజి స్థాయిని గౌరవాన్ని ఒక్కసారి చూడండి. వారు రజి వెంటనే ఆ ముగ్గురు అనుచరుల వద్దకు, ఆ పేద అనుచరుల వద్దకు చేరుకొని వారితో ఇలా అన్నారు: ఓ ప్రియమైన మిత్రులారా! నేను మిమ్మలను బాధించాను. నన్ను క్షమించండి అని కోరగా, అందుకు వారు ఓ సోదరుడా! అల్లాహ్ తఆలా క్షమించుగాకా! అలాంటి విషయం ఏమి లేదు, మీరు రజి మమ్మలను బాధ పెట్టలేదు అని సమాధానం ఇచ్చారు. (సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిలుస్సహాబ, బాబ్ మన్ ఫజాయిలు సులైమాన్ వ సుహైబ్ వ బిలాల్, హదీస్ 2504).

హజ్రత్ అబూ మూసా రజి ఇలా ఉల్లేఖించారు: నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉన్నాను. ఆ సమయంలో హుజూర్ (స) మక్కా మదీనాల మధ్యలో ఉన్నటు వంటి జిఇర్రాన ప్రాంతంలో బస చేశారు. హజ్రత్ బిలాల్ రజి కూడ హుజూర్ (స)తో ఉన్నారు. ఒక గ్రామీణ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నాడు. ఓ ముహమ్మద్! (సల్లల్లాహు అలైహి వసల్లం) మీరు నాతో చేసిన వాగ్దానాన్ని పూర్తి చేయరా?. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీకు శుభవార్తను అందిస్తున్నాను అని తెలిపారు. అందుకు ఆ గ్రామీణుడు నీకు శుభవార్తను అందిస్తున్నాను అని ఇప్పటి వరకు చాలా సార్లు అన్నారు కదా! అని విన్నవించుకున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ మూసా రజి మరియు హజ్రత్ బిలాల్ రజి వైపు ముఖమును త్రిప్పుకున్నారు. ఆ గ్రామీణుడి వైపు చూడలేదు, అయిష్టతను వ్యక్తపర్చినట్లు ఉన్నారు. వారి ఇరువురి వైపు చూస్తూ నేను అతనికి శుభవార్తను అందిస్తున్నాను, కాని అతడు దానిని స్వీకరించడం లేదు. కావున మీరైన స్వీకరించండి అని వారి ఇరువైపు చూశారు. అందుకు వారు ఇరువురు ఓ రసూలుల్లాహ్! మేము ఆ శుభవార్తను స్వీకరిస్తున్నాము అని సమాధానం ఇచ్చారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నీటి పాత్రను తెప్పించారు. అందులో ఉన్నటు వంటి నీటితో తమ రెండు చేతులను, ముఖాన్ని కడుకున్నారు. ఆ తరువాత పుక్కిలించి ఉమ్మినారు. ఆపై మిగిలిన నీటిని త్రాగమని, ముఖాలపై యదలపై చల్లుకొమ్మని ఆ ఇద్దరు అనుచరులకు తెల్పినారు. అందుకు వారు ఇరువురు ఆ నీటి పాత్రను తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన మేరకు ఆచరించారు. ఆ సమయంలో పరదా వెనుక నుండి హజ్రత్ ఉమ్మె సల్మా రజియల్లాహ్ తఆలా అన్‌హా గారు వారి ఇరువురిని పిలిచి, ఆ పాత్రలో ఉన్నటు వంటి కొద్ది నీటినైన మీ తల్లి కొరకు మిగల్చుము అని అనగా విశ్వాసులకు తల్లి అయినా హజ్రత్ ఉమ్మె సల్మా రజియల్లాహు తాలా అన్‌హా కొరకు మిగల్చమని కోరగా ఆ ఇరువురు అనుచరులు వారికి కూడ ఆ నీటిని అందించారు. (సహి ముస్లిం కితాబుల్ ఫజాయిల్ అస్సహాబు, బాబ్ మన్ ఫజాయిలూ అబీ మూసా వ అబీ ఆమిర్ అల్ అష్అరియైయాన్ రజియల్లాహు అన్‌హుమా హదీస్ 2497).

హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: అల్లాహ్ తాలా ప్రతి ప్రవక్తకు ఏడుగురు అనుకరులను అనుగ్రహించాడు. కాని నాకు మాత్రం రెండింతలు పెంచి 14 మంది అనుకరులను అనుగ్రహించాడు. వారు ఎవరు? అని మేము అడిగి తెలుసుకోగా, హజ్రత్ అలీ రజి ఇలా తెల్పినారు: నేను, నా ఇరువురు కుమారులు, హజ్రత్ జాఫర్ రజియల్లాహ్ తఆలా అన్‌హు, హజ్రత్ హంజా రజి, హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్‌రజి, బిలాల్ రజి, సల్మాన్ రజి, మిఖ్దాద్ రజి, అబూ జర్ రజి, అమ్మార్ రజి, అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి. (సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, హదీస్ 3785).

హజ్రత్ జైద్ బిన్ అర్కమ్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: బిలాల్ రజి చాలా మంచివారు. ముఅజ్జన్‌లందరికి వారు నాయకులు. వారిని అనుసరించు వారు కేవలం ముఅజ్జన్‌లే కాకుండా ప్రళయ దినమున కూడ పొడుగాటి మెడలు గల ముఅజ్జన్‌లుగా కనబడుతారు. (అల్ ముస్తద్రికుల్ అలా సహీయైయిన్ లిల్ హాకిమ్, జికర్ బిలాల్ బిన్ రబాహ్, హదీస్ 5244, సంపుటి 3, పుట 322, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

హజ్రత్ జైద్ బిన్ అర్కమ్ రజి మరల ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు. బిలాల్ రజి ఎంతో గొప్ప వ్యక్తి. అమరులకు, ముఅజ్జన్‌లకు వారు నాయకులు. ప్రళయ దినమున అందరి కంటే పొడుగాటి మెడతో హజ్రత్ బిలాల్ రజి కనిపిస్తుంటారు. అనగా వారికి చాలా గౌరవ ప్రదమైన స్థానం లభించును. (మజ్మూఅ అల్ జవాఇద్, కితాబుల్ మనాకిబ్, బాబ్ ఫజలు బిలాల్ అల్ ముఅజ్జను, సంపుటి 9, పుట 363, హదీస్ 15636, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

మరొక కథనములో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: బిలాల్‌కు స్వర్గములో సంచరించే ఒంటెలలో ఒక ఒంటెను ఇవ్వబడును. దానిపై వారు సంచరించెదరు. (సీరా అలాముల్ నబీలా లిల్ ఇమామ్ అజ్జహబి, సంపుటి 1, పుట 355, బిలాల్ బిన్ రబాహ్ ముఅస్ససతుర్రాసూల్ 2014).

హజ్రత్ బిలాల్ రజిశ్రీమతి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి మా ఇంటికి వచ్చి సలాం చేశారు, ఆపై బిలాల్ రజి ఉన్నాడా? అనిఅడుగగా, ఇంకా ఇంటికి రాలేదని నేను సమాధానం ఇచ్చాను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బహుశా నీవు బిలాల్ రజి పట్ల అయిష్టతతో ఉన్నట్లు ఉన్నావు? అని నన్ను మరల అడుగగా, అందుకు నేను బిలాల్ నన్ను చాలా ప్రేమగా చూసుకుంటున్నాడు, ప్రతి విషయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా తెల్పినారు అని తెలియజేస్తాడు అని సమాధానం ఇచ్చాను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బిలాల్ రజి భార్యతో ఇలా అన్నారు. నా ఆధారముగా బిలాల్ రజినీకు తెల్పు విషయములన్ని సత్యమైనవే, బిలాల్ రజి నీతో ఏనాడు అబద్ధము పలుకడు. కావున నీవు బిలాల్ రజిను ఎన్నడు కోపగించుకోవద్దు, బిలాల్ రజి నీ పట్ల కోపంగా ఉన్నంత కాలం నీ సత్కార్యములేవియు స్వీకరించబడవు అని తెలిపారు.

(తారీఖే దిమష్కస్ అల్ కబీర లి ఇబ్నే అసాకిర్, సంపుటి 10, పుట 356, జికర్ మిన్ అస్మా బిలాల్ బిన్ రబాహ్, దారుల్ అహయా అత్తరాసుల్ అరబీ, బెహ్‌రూత్ 2001).

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: బిలాల్ రజితేనె టీగలాంటి వాడు. తేనె టీగ తియ్యని పూల మకరాందాలను, చెట్ల తోలు విష రసయాన పదార్థాలను

సేకరించి తేనెగా జమా చేసినప్పుడు అది మొత్తం తియ్యగా మారుతుంది. మధురముగా ఉంటుంది. (మజ్మఅ అజ్జవాఇద్, కితాబుల్ మనాకిబ్, బాబ్ ఫజల్ బిలాల్ అల్ ముఅజ్జన్, సంపుటి 9, పుట 364, హదీస్ 15639, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001).

హజ్రత్ బిలాల్ రజి శ్రీమతి మరల ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ బిలాల్ రజి రాత్రి నిద్రపోయేటప్పుడు اللھم تجاوز عن سیاٰتی واحزرنی بعلاتی అని దుఆ చేసేవారు. అనగా ఓ అల్లాహ్! నా తప్పిదాలను మన్నించుము. నా పొరపాట్ల విషయంలో నన్ను బలహీనుడిగా భావించుము. (ముఅజముల్ కబీర్ లిత్తిబ్రాని, బాబ్ బిలాల్ బిన్ రిబాహ్ సంపుటి 1, పుట 337, హదీస్ 1009, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి 2002).

హజ్రత్ బిలాల్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇలా అన్నారు: ఓ బిలాల్ రజి! పేదరికంలో ఉండగా మరణించుము. ధనవంతుడిగా ఉన్నప్పుడు మరణించకుము. అందుకు నేను పేదరికంలో మరణించడం, ధనవంతుడిగా మరణించక పోవడం అంటే ఏమిటి?, నేను అర్థం చేసుకోలేక పోతున్నాను అని విన్నవించుకోగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: నీకు ఇవ్వబడిన సంపధను దాచి పెట్టకూడదు, ఏదేని వస్తువును గూర్చి నిన్ను అడిగినప్పుడు నా వద్ద లేదని తిరస్కరించకూడదని చెప్పారు. అప్పుడు నేను ఓ రసూలుల్లాహ్! ఒకవేళ నేను అలా చేయకున్నచో ఏం జరుగుతుంది? అని మరల విన్నవించుకోగా, అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలాగే ఆచరించవలెను, లేనిచో మంచి జరుగదని సమాధానం ఇచ్చారు. (ముఅజముల్ కబీర్ లిత్తిబ్రాని, బాబ్ బిలాల్ బిన్ రబాహ్ సంపుటి 1, పుట 341, హదీస్ 1021, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి, 2002). అనగా యాచకులను చీదరించకోకూడదు, కేవలం జమా చేయడమే గాకుండా అప్పుడప్పుడు ఖర్చు కూడ చేయాలి. ఖర్చు చేయడం కూడ తప్పని సరియే.

హజ్రత్ బిలాల్ రజి హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో హిజ్రి 20వ సంవత్సరమున సిరియాలోని దమిష్కస్ ప్రాంతంలో మృతి చెందారు. మరి కొన్ని కథనములలో మాత్రం వారు హలబ్ ప్రాంతంలో మృతి చెందినట్లు గలదు. అప్పటికి హజ్రత్ బిలాల్‌రజి వయస్సు 60 సంవత్సరాలకు పైబడి యున్నది. మరి కొందరి దృష్టిలో హజ్రత్ బిలాల్ రజిహిజ్రి 18వ సంవత్సరములో మృతి చెందినట్లు గలదు. వారిని దమిష్కస్‌లోని బాబేస్సఘీర్ సమీపంలో సమాధి చేయడం జరిగింది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 180, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017)(తారీఖే దమిష్కస్ లి ఇబ్నే అసాకిర్, సంపుటి 10, పుట 335, జికర్ మిన్ అస్మా బిలాల్ బిన్ రబాహ్, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 2001).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ హుస్సాని రజియల్లాహు తఆలా అన్హు హజ్రత్ బిలాల్ రజి స్థాయిని, స్థానమును గూర్చి తెల్పుచూ ఇలా వ్రాసారు: ఇందులోని కొన్ని విషయాలను నేను గతంలో కూడ తెలియజేశాను. కాని ఇక్కడ ప్రస్తావించే విషయాల ఆధారముగా బహుశా గతంలో ప్రస్తావించిన ఒకటి రెండు విషయాలు పునరావృత్తం కావచ్చును.

హజ్రత్ బిలాల్ రజి నిగ్రో జాతికి చెందినవారు. అరబి భాష వారికి వచ్చేది కాదు. అరబిలో మాట్లాడుతున్నప్పుడు చాలా తప్పిదాలు పలికేవారు. ఉదాహరణకు నిగ్రో జాతి వారు షీన్ అనే పదాన్ని సీన్ అని పలుకుతారు, బిలాల్ రజి అజాన్ ఇస్తున్నప్పుడు అష్హదు కు బదులుగా అస్హదు అని పలికేవారు. అందువలన అరబ్ ప్రజలు నవ్వుకునేవారు. ఎందుకనగా అరబ్ ప్రజలకు జాతి ప్రాధాన్యత ఉండేది. వాస్తవానికి వారు కూడ ఇతర జాతులకు చెందిన భాషలను సరిగా ఉచ్చేరించేవారు కాదు. ఉదాహ రణకు అరబ్ ప్రజలు రొట్టెను రొత్తె అని పలుకుతారు. వారు ట అక్షరానికి బదులుగా త అనే అక్షరాన్ని వాడుతారు. (దొంగతనాన్ని) చోరిని జోరి అని పలికేవారు. చీమ్‌ను పలుకేవారు కాదు, జీమ్ అని పలుకేవారు. ఏ విధముగానైతే అరబ్బేతరులు అరబ్బీ పదాలను స్పష్టముగా పలుకలేరో అదే విధముగా అరబ్బులు కూడ అరబ్బేతర పదాలను సరిగా పలుకేవారు కాదు. కాని వారిలో జాతి ఆధిపత్యపు ఆలోచనలు అధికముగా ఉండేవి. ఫలితముగా మనం కూడ ఇతర భాషలకు చెందిన కొన్ని పదాలను సరిగా పలుకలేము కదా! అని ఆలోచించక పోయేవారు. బిలాల్ రజి అష్హదు కు బదులుగా అస్హదు అని పలుకుచున్నప్పుడు అరబ్‌లు నవ్వుకోవడాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి చూశారు. అప్పుడు హుజూర్ (స) వారితో మీరు బిలాల్ రజి అజాన్‌ను వింటూ నవ్వుకుంటున్నారు, కాని అల్లాహ్ తఆలా సింహాసనంపై ఆనందిస్తున్నాడు, మీరు పలుకే అష్హదు అనే పదానికన్న బిలాల్ రజిపలుకే అస్హదు అనే పదమే అల్లాహ్‌కు ఎక్కువ ఇష్టం అని తెలిపారు. బిలాల్ రజి నిగ్రోజాతికి చెందినవారు. పూర్వకాలంలో నిగ్రోజాతి ప్రజలను బానిసలుగా చేసుకునేవారు. పూర్వంలోనే కాకుండా గత కొన్ని శతాబ్దాల వరకు కూడ బానిసలుగానే చేసుకున్నట్లు ఆధారాలు గలవు. కొన్ని ప్రాంతాలలో నేటికి కూడ ఈ పారంపర్యమును కొనసాగిస్తున్నారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం ఇతర జాతుల ప్రజలను బానిసలుగా చేసుకోవడం, అవమానపర్చడం వంటివి సమంజసం కాదని భావించేవారు. హుజూర్ (స) దృష్టిలో అన్ని జాతులకు చెందినవారు దేవుని ప్రాణులే, సమానులే. హుజూర్ (స)కు అరబ్‌ల మీద ప్రేమ ఉన్నట్లే యూనానీయులపై, నిగ్రోజాతివారిపై కూడ ప్రేమ ఉండేది. అరబ్‌ను ప్రేమించినట్లుగానే నిగ్రోజాతి వారిని కూడ ప్రేమించేవారు, అదే విధముగా ఆఫ్రికన్ ప్రాంతాలకు చెందిన వారిని కూడ అరబ్‌ల వలే ప్రేమించేవారు. యూనానీయులపై, ఇతర జాతులపై కూడ వారు అరబ్‌పై చూపించిన ప్రేమనే చూపించేవారు. కాని అరబ్‌లలో అనేకులు ఈ విషయాన్ని గుర్తించలేక పోయారు. ఇరత జాతుల వారిపట్ల హుజూర్ (స)కు ఉన్నటువంటి ఈ ప్రేమ వలనే ఇతర జాతుల వారు కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అధికముగా ప్రేమించేవారు. అవగాహన లేనివారికి, దూరదృష్టి లేనివారికి, ప్రేమాభిమానాలు, విధేయతలు లేనివారికి, వీటి మాధుర్యం తెలియనివారికి ఇలా ప్రేమాభిమానాలు కొనసాగుతున్నాయి అనే విషయం అర్థమయ్యేది కాదు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్ల మక్కా నగరంలో జన్మించారు, అది కూడ అరబ్ జాతిలో జన్మించారు. అరబ్‌లోని ఖురైష్ జాతిలో జన్మించారు. ఈ జాతి వారు అరబ్‌కు చెందిన ఇతర జాతుల వారిని, తెగల వారిని కూడ తమకంటే తక్కువగా భావించేవారు. అందరి కంటే గొప్ప జాతిగా ఖురైష్‌లు కొనసాగేవారు. అలాంటప్పుడు హుజూర్ (స)కు నిగ్రోజాతి వారితో ఏ సంబంధము ఉన్నది?. ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఏదేని తెగపై లేదా ఏదేని తెగవారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రేమ ఉన్నచో అది బనూ హాషిమ్ తెగపై ఉండవలెను. హుజూర్(స)పట్ల అభిమానంను చూపదలచినచో ఖురైష్‌లు చూపించాలి. లేదా అరబ్ తెగలవారికి ఉండవలెను. ఆ తెగలన్నియు వారి దేశ తెగలే. కావున ఆయా తెగలవారికి కూడ హుజూర్ (స) పట్ల ప్రేమాభిమానాలు కలుగవలెను. ఇతర జాతుల వారి రాజ్యాలను హుజూర్ (స )సైన్యం మట్టికరిపిస్తున్నా కూడ, వారి రాజ్యాధికారాలను అంత మొందిస్తున్నా కూడ వారు హుజూర్ (స) ను ఎలా ప్రేమించగల్గుతున్నారు?. ఇతర జాతుల వారితో యుద్ధాలు జరిగాయి. వారు ఓటమి పాలైనారు, వారి రాజ్యాలు అంతమైపోయాయి అయినా కూడ ఆయా రాజ్యాల ప్రజలు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎలా ప్రేమించగల్గుచున్నారు?. వాస్తవానికి ఆయా జాతుల వారికి హుజూర్ (స) పట్ల ద్వేషం కలుగాలి. కాని జరిగిన సంఘటనలు మనకు ఏమి చెబుతున్నాయో చూద్దాం. ముందుగా మనం హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం గారి జాతి ప్రజలకు వారి ప్రవక్త పట్ల ఎలాంటి ప్రేమాభిమానాలు ఉన్నాయో చూద్దాం. ఎప్పుడైతే వారు పట్టుబద్దారో అనగా హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం పట్టుబడినప్పుడు, వారి అనుచరులలో ముఖ్యుడైన మరియు తన తరువాత

ఖలీఫాగా ప్రకటించినటు వంటి అనుచరుడు పిత్రస్‌ను పోలీస్‌లు నీవు ఇతని వెంట ఎందుకు వస్తున్నావు?, బహుశా నీవు కూడ ఇతని అనుచరులలో ఒకడివా? అని పోలీసులు అనుమానంతో ప్రశ్నించగా, వెంటనే అతడు భయంతో నేను ఇతడి శిష్యుడిని కాను అని సమాధానం ఇచ్చాడు. అంతేగాకా నేను అతనిని శపిస్తున్నాను అని శపించాడు కూడ. అనగా తిరస్కరించడమే గాకుండా శపించాడు కూడ. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం శిష్యులు వారిని ప్రేమించేవారని అనుటలో ఎలాంటి సంకోచం లేదు. హజ్రత్ ఈసా అలైహిస్సలాం శిష్యులు హజ్రత్ ఈసాను ప్రేమించేవారు, తరువాత కాలంలో పిత్రస్ మరియు రోమాలు ఇరువురు శిలువను ఎక్కించబడ్డారు. వారు ఎంతో ధైర్యంతో మరణాన్ని కూడ స్వీకరించారు. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం గారి పట్ల ఉన్నటు వంటి ప్రేమాభిమానాలను వారు తిరస్కరించలేదు. కాని హజ్రత్ మసీహ్‌ని శిలువపై ఎక్కించు సమయం నాటికి వారి విశ్వాసం పటిష్టముగా లేకుండెను. ఆ సమయంలో వారు కేవలం రెండు మూడు చెంపదెబ్బలకే భయపడి పోయారు. కాని తరువాత వారు శిలువపై మరణాన్ని కూడ ఎంతో సంతోషముగా స్వీకరించారు. మొత్తానికి హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం పట్ల వారి జాతి వారికి ఉన్నటు వంటి ప్రేమాభిమానాలకు ఇదొక దృశ్యం.

ఇప్పుడు మనం హజ్రత్ మసీహ్ జాతి వారికి భిన్నముగా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారి శిష్యులకు ఉన్నటు వంటి ప్రేమాభిమానాలను కూడ చూద్దాం. హుజూర్ (స)ను విశ్వసించినవారు హుజూర్ (స)కే అంకితమైపోయారు. ఇప్పుడు మనం నిగ్రోజాతికి చెందిన బిలాల్‌కు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి ప్రేమాభిమానాలను మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమాభిమనాలు బిలాల్‌పై ఎలాంటి ప్రభావాన్ని చూపాయో చూద్దాం. కొందరికి బాహ్యముగా తమ ఆప్తులపట్ల చాలా ప్రేమాభిమానాలు ఉంటాయి. కాని వాస్తవానికి ఆ ప్రేమాభిమానాలు ఒక పరిధి వరకే పరిమితమై ఉంటాయి. ఇక్కడ బిలాల్ రజి నిగ్రోజాతికి చెందిన వారు, కావున ఖురైష్‌లే కాకుండా అరబ్ తెగలందరు ఆయా జాతుల వారిని తక్కువ చేసి చూస్తారు, ద్వేషిస్తారు కూడ. కావున ఇలాంటి పరిస్థితులలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బిలాల్ రజి పట్ల చూపించునట్టి ప్రేమ కేవలం ఒక సాధారణమైన ప్రేమయేనా? లేకా సోదరభావంను కల్పించునట్టి ప్రేమా? కేవలం నామ మాత్రమైన ప్రేమానా? లేకా నిజమైనా ప్రేమనా? అనే విషయాన్ని మనం ఇప్పుడు చూద్దాం. హుజూర్ (స) చూపిన ప్రేమా నిజమైనదా? కాదా? అనే విషయాన్ని కూడ బిలాల్ రజియే పరీక్షించవచ్చును. మనం పరీక్షించలేము. కావున మనం బిలాల్ ద్వారనే ఈ విషయాన్ని తెలుసుకొనుటకు బిలాల్ రజివద్దకే చేరుకుందాం. ఎందుకనగా వారే సరైన విధముగా ఈ విషయాన్ని తెలుపగలరు. ఈ ఘటన సంభవించి 1300ల సంవత్సరములు గడిచిపోయాయి. అలాంటప్పుడు మనం ఈ విషయంలో ఏ విధముగా ఒక ఖచ్చితమైన నిర్ణయానికి రాగలము. కావున బిలాల్ రజి హుజూర్ (స) ప్రేమను ఏ విధముగా అర్థం చేసుకున్నారు. అది నిజమైన ప్రేమా? లేకా నామమాత్రపు ప్రేమా?. బిలాల్ రజి దానిని ఏ విధముగా అర్థం చేసుకున్నారు. నేను ఏం అర్థం చేసుకున్నాను? అనేది ఇక్కడి ప్రశ్న కాదు. గత పూర్వికులు ఏ విధముగా అర్థం చేసుకున్నారు? అనేది ఇక్కడి ప్రశ్న కాదు. వారికంటే పూర్వము ఉన్నవారు ఏ విధముగా అర్థం చేసుకున్నారు? అనుచరులు ఏ విధముగా అర్థం చేసుకున్నారు? అనేది ఇక్కడి ప్రశ్న కాదు. ఇతరులు ఏ విధముగా అర్థం చేసుకున్నారు?, స్వయముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలోని అనుచరులు ఏ విధముగా అర్థం చేసుకున్నారు? అనేది ఇక్కడి ప్రశ్న కాదు. ఇది ఒక చిన్న వాఖ్యమే అయినను బిలాల్ రజి దీనిని ఏ విధముగా అర్థం చేసుకున్నారు?. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలతో మీరు బిలాల్ రజి అస్‌హదు అని పలికినందుకు నవ్వుచున్నారు, కాని అతని అజాన్ విని సింహాసనంపై కూర్చున్న అల్లాహ్ కూడ సంతోషిస్తున్నాడు. మీ అష్‌హదు కంటే అతని అస్‌హదుకే ఎక్కువ విలువ గలదు అనే మాటలు కేవలం బిలాల్‌ను సంతోష పెట్టడం కొరకు అన్నారా? లేకా మనస్సు నిండా ఉన్నటు వంటి ప్రేమ వలన అన్నారా? లేదా ప్రజలను మభ్యపెట్టుటకు అలా అన్నారా?. అల్లాహ్‌కు అష్‌హదు కంటే అస్‌హదుయే ఎక్కువ ఇష్టం అని హుజూర్ (స) ఎందుకు అన్నారు?. మరి బిలాల్ రజి ఏం అర్థం చేసుకున్నాడు. ఈ వాఖ్యము ద్వారా బిలాల్ రజిఅర్థం చేసుకున్నది ఏమిటంటే, నేను ఇతర జాతికి చెందిన వాడనైనను, మానవ జాతి పరిధి నుండి వెలివేసిన జాతి వాడిని అయినను, బానిస జాతికి చెందిన వాడినైనను హుజూర్ (స) మనస్సులో నా పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉన్నాయని అర్థం చేసుకున్నారు. ఇతర జాతికి చెందిన వాడినైనను, బానిసలుగా కొనసాగు తెగకు చెందిన వాడనైనను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ప్రేమిస్తున్నారు, నన్ను అభిమానిస్తున్నారు అని అర్థం చేసుకున్నారు.

ఈ సంఘటన జరిగిన కొంత కాలం తరువాత ఎదురైన సంఘటనలను కూడ చూద్దాం. ఈ వ్యక్తియే మమాతి లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ అని పలుకుతాడు. అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గుర్చి ఈ విధముగా తెలియజేశాడు. మమాతి లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. నా మరణం కూడ రబ్బిల్ ఆలమీన్ అయిన అల్లాహ్‌కు చెందును అని అంగీకరించిన మహాత్ముడు మృతి చెందుతాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణం తరువాత నూతన అధికారాలు వెలుగులోకి వస్తాయి. నూతన వ్యక్తులు ముందుకు వస్తుంటారు. నూతన మార్పులు జరుగు తుంటాయి. ఆ కాలం గడిచిపోయింది. క్రొత్త ప్రభుత్వాలు వచ్చాయి. అనేక రకాల మార్పులు చోటు చేసుకున్నాయి. కొందరు అనుచరులు అరబ్ దేశం నుండి కొన్ని వందల మైళ్ళ దూరం వరకు వెళ్ళిపోయారు. అలాంటి అనుచరులలో హజ్రత్ బిలాల్ రజి కూడ ఒకరు. ఈ మార్పులన్ని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత వచ్చాయి. వాటి వలన బిలాల్ రజి సిరియాలోని దిమష్కస్‌కు చేరుకుంటారు. ఒక రోజు దిమిష్కస్‌లో కొందరు ఏకమైనారు. అక్కడ బిలాల్ రజికూడ ఉన్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో బిలాల్ రజి అజాన్ ఇచ్చేవారు. కావున మరల బిలాల్ రజి అజాన్ ఇస్తుండగా వినాలని ఉన్నది అని వారు తమ ఆకాంక్షను పరస్పరం పంచుకున్నారు. ఆపై బిలాల్ రజిను కోరినారు. కాని వారి కోరికను బిలాల్ రజి తిరస్కరించారు. ఇప్పుడు నేను అజాన్ ఇవ్వలేను అని సమాధానం ఇచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత నేను అజాన్ ఇవ్వకూడదని నిశ్చయించు కున్నాను. ఎందుకనగా నేను అజాన్ ఇచ్చినచో నాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన కాలము గుర్తుకు వస్తుంది. నాలో ఆ

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

కాలపు ఆలోచనలు, భావాలు కదలాడుతాయి. ఆ ఆలోచనలను, ఆ భావాలను నేను తట్టుకోలేను, అందుకే నేను అజాన్ ఇవ్వకూడదని నిశ్చయించుకున్నాను అని సమాధానం ఇస్తారు. దైవికముగా ఆ రోజులలోనే హజ్రత్ ఉమర్ రజి దమిష్కస్ పర్యటనకు వచ్చారు. అక్కడి ప్రజలు కూడ హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్హుతో మీరు బిలాల్ రజితో అజాన్ ఇప్పించండి అని విన్నవించుకున్నారు. అంతేగాకా మాలో కొందరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంను చూశాము, బిలాల్ రజి అజాన్ ఇచ్చుచుండగా మరల వినాలని మా చెవులు ఉత్సాహ పడుతున్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలం మా కన్నుల ముందు కనిపిస్తుంది. ఆ కాలపు దృశ్యాలు కూడ మా కన్నుల ముందు కదులుచున్నాయి. బిలాల్ రజి ఇచ్చిన అజాన్ మా చెవులలో మారు మ్రోగుతుంది. కావున నిజానికి కూడ మరొక్క సారి బిలాల్ రజి అజాన్ వినాలనే కుతూహలం మాలో ఉన్నది, తద్వారా మా కన్నుల ముందు ఆకాలం మరొసారి కదలాడు తుంది అని విన్నవించుకున్నారు. మరికొందరు మాలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంను చూడని వారు కూడ ఉన్నారు. కేవలం ఆ కాలంను గూర్చి విన్నాము అని కూడ విన్నవించుకున్నారు. అక్కడ ఉన్నవారి మనస్సులు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విన్నటువంటి, ఇష్టపడినటు వంటి అజాన్‌ను ఒక్కసారి వినాలని కూడ కుతూహలం చెందాయి. అందువలన హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ బిలాల్ రజిను పిలిపించారు. ఆపై మీ అజాన్ వినాలని ప్రజలు కుతూహలం చెందుతున్నారు అని తెల్పినారు. అందుకు బిలాల్ రజి మీరు ఖలీఫా గారు, మీ ఆదేశం మేరకు నేను అజాన్ ఇచ్చెదను. కాని నేను ఆ భారాన్ని తట్టుకోలేను అనే విషయాన్ని కూడ మీకు తెల్పుచున్నాను. అని తెలిపి ఆపై హజ్రత్ బిలాల్ రజి నిలబడి ఎలుగెత్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఇచ్చినట్లుగా అజాన్ ఇవ్వడం ప్రారంభించారు. అరబ్ వాస్తవ్యులైన అనుచరులు ఆ అజాన్‌ను వినగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంను గుర్తుచేసుకొని ఎక్కి ఎక్కి పడి ఏడ్వసాగారు, వారి కన్నుల వెంట కన్నీరు ఏరులై పార సాగెను. హజ్రత్ బిలాల్ రజి అజాన్ ఇస్తున్నారు, వినేవారి మనస్సులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం కదలాడ సాగింది. ఫలితముగా వారు భావోద్రేకాలకు లోనయ్యారు. కాని నిగ్రోజాతికి చెందిన బిలాల్ రజితో అరబ్‌లు సేవలు చేయించుకున్నారు, పైగా అరబ్‌లతో వీరికి ఎలాంటి అనుబంధము లేదు, ఎలాంటి సోదరత్వం లేకుండెను. అయినా కూడ వారి మనోభావాలను ఎవరు అంచనా వేయగలరు? హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలానికి చెందిన అరబ్‌ల భావోద్వేగాలను మనం చూశాం, ఆ కాలంలో లేని వారికి కూడ ఆ కాలం వారి కన్నుల ముందు కదలాడ సాగింది. ఆ కాలపు అరబ్‌లకు ఆ తీపి గుర్తులు గుర్తుకు వచ్చాయి, ఫలితముగా వారు భావోద్వేగాలకు గురైనారు. ఒకరినొకరు చూచుకోవడం వలన కూడ భావోద్వేగాలకు గురి కావచ్చును. కాని హజ్రత్ బిలాల్ రజి అరబ్‌కు చెందిన వారు కాదు, పైగా ఒక బానిస. వారిపై ఆ అజాన్ ఎలాంటి ప్రభావాన్ని చూపింది?. కథనములో ఇలా గలదు. వారు అజాన్ ఇవ్వడం పూర్తి కాగానే స్పృహ కోల్పోతారు. ఆ తరువాత కొన్ని క్షణాలలోనే మరణిస్తారు. ఇది వారిపై పడిన ప్రభావం. నా దృష్టిలో అరబ్‌లకు, అరబ్బేతరులకు మధ్య ఎలాంటి వ్యత్యాసం లేదు, అందరు సమానులే అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతర జాతులను గూర్చి చేసిన వాగ్దానంనకు ఈ ఘటనయే అతి పెద్ద సాక్ష్యం. అరబ్బేతర జాతుల వారు బిలాల్ రజి ద్వారా ఆచరణాత్మకముగా ప్రదర్శించిన స్వచ్ఛమైన ప్రేమా భిమానాలకు నిలువెత్తు సాక్ష్యం. అరబ్ మరియు అరబ్బేతర జాతుల మధ్య ఎలాంటి వ్యత్యాసం లేదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ప్రకటనకు ఇదొక నిదర్శనం. ఇది ఇతర జాతుల వారి సాక్ష్యం. ఈ ఇతర జాతుల వారు వారి ప్రేమపూర్వకమైన అజాన్‌ను విన్నారు, దాని ప్రభావంను చూశారు. ఆపై తనను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమించినంతగా తమ జాతి వారు కూడ ప్రేమించలేదని ఒక నమ్మకాన్ని బిలాల్ రజి కల్గించారు. (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 30, పుట 263-267, జుమా ప్రసంగం ఆగష్టు 26, 1949).

వీరే మన గౌరవనీయులైన బిలాల్ రజి గారు. వీరు మన ప్రియతమ నాయకులు, ఆదర్శమూర్తుల పట్ల చూపించవలసిన ప్రేమాభిమానాలకు, దైవ ఏకత్వంను తమ హృదయాలలో ఏ విధముగా స్థిరపర్చుకోవాలి? అనే విషయాన్ని తమ ఆచరణల ద్వారా మనకు చూపించారు. ఆదర్శప్రాయంగా నిలిచారు. వీరే మనకు ఆదర్శమూర్తులు, మన పవిత్రతకు మార్గదర్శకులు. ఇవియే గాకుండా ఈ బానిస పట్ల హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపించిన ప్రేమాభిమానాల కథనాలు కూడ గలవు. వాటి ఉదాహరణలు ప్రపంచములో మరెక్కడ కూడ మనకు కనిపించవు. ఈ ఉదాహరణలే నేడు కూడ మనలో ప్రేమాభిమానాల అంకిత భావాలను నెలకొల్పుతున్నాయి. సోదరభావాలను ఏర్పర్చుతున్నాయి. ఆ ఉదాహరణలు బానిసపు సంకెళ్ళను త్రెంచి వేస్తున్నాయి. కావున దైవ ఏకత్వంపై స్థిరముగా ఉండడంలో, అభిమాన అరబ్ ప్రవక్త (స) గారి నడవడికను అనుసరించడంలోనే నేడు మనకు మోక్షం లభిస్తుంది. అల్లాహ్ తఆలా మనందరికి ఇందుకు అవకాశంను కల్పించుగాకా! హజ్రత్ బిలాల్‌రజి ప్రస్తావన ఇక్కడితో ముగిసిపోతుంది.

ఇప్పుడు నేను మృతి చెందిన కొందరి జనాజ నమాజ్ చదివిస్తాను. వీరిలో మొదటి ప్రస్తావన మౌలానా తాలిబ్ యాఖూబ్ తండ్రి తయ్యబ్ యాఖూబ్ ముబల్లిఘె సిల్సిలహ్ ట్రీని డాడ్ దన్టూ బాగూకా గారిది. వీరు 8 సెప్టెంబర్ తేదీన 63 సంవత్సరముల వయసులో మృతి చెందారు. اناللهواناالیہراجعون బాల్యము నుండే వీరి మనస్సు మతము వైపు ఆకర్షితమై వుండెను. ట్రీని డాడ్ నివాసులు. వీరు చిన్న వయసు నుండే ఐదు పూటల నమాజులు, పవిత్ర ఖుర్ఆన్ పఠనము, ఇస్లామీ పుస్తకముల పఠనము పట్ల ఆసక్తి కలిగి వుండిరి. ప్రాథమిక విద్యాభ్యాసం తర్వాత వీరికి బ్రిటిష్ ఇన్సురేన్స్‌లో ఉద్యోగము లభించినది. కాని ఓ లెవెల్ తర్వాత జనవరి 1979లో వీరు తమ జీవితము సమర్పించి జామిఅహ్ అహ్మదియ్యాహ్ రబ్వాలో ప్రవేశము పొందిరి. వీరు 1989వ సం॥లో షాహిద్ పట్టా పొందిరి. 1987 సం॥ లో వీరి వివాహము గౌ॥ మిర్జా మునవ్వర్ అహ్మద్ దర్వేష్ మాజీ నాయిబ్ నాజిర్ ఆలా ఖాదియాన్ కుమార్తె గౌ॥ షాహిద్ సాజిదహ్ షాహీన్ గారితో జరిగినది. వీరి సతీమణి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ భాయి మిర్జా బర్కత్ అలీ గారి మనుమరాలు. జామిఅహ్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత వీరు మొదట ఆఫ్రికా దీవులలో నియమితులైరి. అక్కడ 1989 సం॥ నుండి 1992వ సం॥ వరకు సుమారు మూడు సంవత్సరములు సేలవలందించు అనుగ్రహము పొందారు. అనంతరం గయానా జమాఅత్‌లో 1993 నుండి 1997 సం॥ వరకు మిష్నరీగా సేవలందించు అవకాశం పొందారు. అక్కడి నుండి వారు ఘానాలోని రిజన్ హొరేడా, ఖుమాసీలో నియమితులైరి. రెండు విభిన్న ప్రాంతములలో 1997 నుండి 2004 వరకు సేవలలందించు అనుగ్రహము పొందారు. ఇక్కడ వారు తీవ్ర అనారోగ్యానికి గురైరి. స్వస్థత కలుగగానే వారు ట్రీనిడాడ్‌లో నియమితులైరి. అక్కడ వారు తుది శ్వాస వరకు సేవలందిస్తుండిరి. ప్రపంచములోని వివిధ దేశములలో వారు ఎంతో వినమ్రత, విధేయతతో సేవలందించడమే గాక తమ విద్య, అనుభవముతో ఇస్లామీ బోధనలను ప్రజలలో పంచి పెట్టిరి. జమాఅత్‌లోని ప్రతి సభ్యునితో

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

వారికి వ్యక్తిగత సంబంధముండేది. వారెక్కడ విధులు నిర్వహించినను అక్కడి ప్రజలు వారిని అమితంగా ప్రేమించేవారు. వీరు సైతం అదే రీతిలో ప్రేమపూర్వకంగా వ్యవహరించే వారు. గత కొన్ని సంవత్సరముల నుండి వారికి ఊపిరి తిత్తుల బాధ వుండెను. దయాలసిస్ వలన వారానికి మూడు రోజులు వారు చికిత్సాలయము పోవలసి వుండెను. కాని వారు జమాఅత్ సేవలలో ఎలాంటి ఆటంకము కలుగనివ్వలేదు. చాలా నిష్కాపరులు, నిరాడంబరులు, సాదా మనస్కులు, మృదు స్వభావికులు, సహనశీలురు, విధేయులు, ఓర్పు మనస్తత్వము కలిగి వుండిరి. ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరించేవారు. నమాజులతో పాటు క్రమం తప్పకుండా తహజ్జుద్, పవిత్ర ఖుర్ఆన్ చదివేవారు, రాత్రి నిద్రించక ముందు 8 రకాతులు నఫిల్ సలుపుట వారి దినచర్యలో ఒక భాగము. జమాఅత్ నియమములను కఠినంగా పాటించేవారు. తమ కుటుంబీకులకు కూడ ఈ సత్కార్యములన్నియు చేయాలని సూచించేవారు. తమ వంశములో అందరి మన్ననలు పొందిరి. తమ భార్యతో పాటు కుమారుడు నాసిర్ యాఖూబ్, ఇద్దరు కుమార్తెలు అమీనా యాఖూబ్, అదీల యాఖూబ్‌లను తమ జ్ఞాపకార్థం వెనుక విడిచారు. ఇద్దరు సోదరులు, ముగ్గురు సోదరీమణులున్నారు. కొందరు అక్కడ వుండగా మరికొందరు ట్రీనిడాడ్ అనగా ఆస్ట్రేలియాలో వున్నారు. హీలన్ యాఖూబ్ నామము గల వారి ఒక వదిన గారు ఇట్లనిరి. నేను 30 సం॥ల క్రితం బైఅత్ చేశాను. అప్పుడు మౌలానా గారు ట్రీనిడాడ్ వచ్చిరి. నాకు ఎల్లప్పుడు ధార్మిక క్రొత్త క్రొత్త విషయములు నేర్పించేవారు. కనుక ధర్మము గురించి నేర్చుకోవాలనే నా తపన మరింత పెరిగినది. ఇందుకు వారు చాలా సంతోషించేవారు. తాలిబ్ యాఖూబ్ గారి వ్యవహారశైలి వల్లనే నా కుమారుడు తయ్యబ్ యాఖూబ్ కూడ మురబ్బి కావాలని నిర్ణయించుకున్నాడు. ఇప్పుడు జామిఅహ్ అహ్మదియ్య కెనడాలో ద్వితీయ తరగతి విద్యార్థి. అక్కడ ఒక అహ్మది వైద్యురాలు వున్నారు. వీరు అనారోగ్యానికి గురైనప్పటి విషయము తెలుపుచు ఇట్లు వ్రాశారు. వీరు ఉత్తమ ప్రవర్తనలు కలిగి వుండిరి. వీరికి చికిత్స చేసిన ప్రతి వైద్యుడు, నర్స్ వీరి ప్రవర్తనల వలన చాలా ప్రభావితుడయ్యెను. వీరు స్వయాన రోగిగా వున్నను ఆసుపత్రిలో కూర్చొని వుండగా ఎవరైనా వచ్చినప్పుడు స్థలం లేకున్నచో వీరు తమంతట తామే నిలబడి ఇతరులకు చోటు ఇచ్చేవారు. రోగులకు, వైద్యులకు ఎంతో ఆదర్శంగా నిలిచిరి. ప్రజల కొరకు కూడ ఆదర్శమూర్తులుగా వుండిరి. మిషనరీ ఇంచార్జి ట్రీనిడాడ్, ట్వేగో గారు ఇట్లు వ్రాసిరి. ఒక మురబ్బి, ముబల్లిఘ్ ప్రత్యేకతలు, అలవాట్లను యదార్థ రీతిలో అలవర్చుకొనిరి. ఖిలాఫత్ విధేయతలో సదా ముందుండేవారు. తమ పై అధికారుల ప్రతి విషయమును పాటించేవారు. వారికి అప్పగించిన ప్రతి పనిని సంపూర్ణ శ్రద్ధతో పూర్తి చేయుటకు ప్రయత్నించేవారు. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారికి అమితమైన అభిమానముండెను. క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్ఆన్ పఠనము, తహజ్జుద్ నమాజ్ సలుపేవారు.

ట్రీనిడాడ్‌లో మురబ్బీగా వున్న ఖాసిద్ వడాయిచ్ గారు ఇట్లనిరి. నేను ట్రీనిడాడ్‌లో నియమితులైనప్పుడు మౌలానా గారి ఆరోగ్యము క్షీణించెను, వయసు కూడ పైబడెను. వీరు (ఖాసిద్ గారు) జామిఅహ్ కెనడా నుండి విద్యాభ్యాసం పూర్తి చేసుకొని ఇంకా రెండు మూడు సంవత్సరములే అయివుండెను. ఇట్లు తెలిపిరి. మౌలానా గారు 50 కి॥మీ॥లో మీటర్లు ప్రయాణించి తమ భార్య, కుమారునితో కలిసి నాతో భేటి అగుటకు వచ్చిరి. చాలా ప్రేమపూర్వకంగా వ్యహరించిరి. అనంతరం ప్రతి మూడవ రోజు మెసేజ్ లేదా ఫోన్ చేసి మీరు క్రొత్తగా వచ్చారు, మీకు కొన్ని అవసరాలు వుండవచ్చునని క్షేమం తెలుసుకునేవారు. అనంతరం ఉపదేశములు చేస్తూ, నచ్చచెప్పేవారు కావచ్చును. ప్రతి చిన్నా పెద్దలతో ప్రేమానురాగాలతో వ్యవహరించేవారు. ఖిలాఫత్‌తో ముడిపడి వుండాలని ఎల్లప్పుడు ఆదేశించేవారు. దుఆ కొరకు వర్తమాన ఖలీఫాకు ఉత్తరములు వ్రాయాలని కూడ సూచించేవారు. పరీక్షల కంటే ముందు కూడ, ఇంకా ప్రతి పని కొరకు ఎల్లప్పుడు వర్తమాన ఖలీఫాకు ఉత్తరములు వ్రాయాలని చెప్పేవారని వారి కుమార్తె కూడ వ్రాశారు. అక్కడున్న ఒక మునీర్ ఇబ్రాహీమ్ నామము గల ఒక అహ్మది ఇట్లు వ్రాశారు. మేము ఎప్పుడైనా ప్రచారము కొరకు ఎక్కడికైనా వెళ్ళినప్పుడు మౌలానా గారు ప్రతిసారి హాజరయ్యేవారు. మీరు ఉత్తరము దిశకు వెళ్ళండి, నేను దక్షిణము దిశకు వెళ్తానని ప్రచారము కొరకు సభ్యులను పంచిపెట్టేవారు. తద్వారా అధిక ప్రజలకు సందేశము అందే అవకాశముండేది. సదా చిరునవ్వుతో పలకరించేవారు. జమాఅత్ ప్రగతి కొరకు, ప్రచారము కొరకు ఎవరైనా ఏదైనా చిన్న పని చేసినను వారు చాలా సంతోషపడేవారు, అతణ్ణి ప్రోత్సహించేవారు. ఎల్లప్పుడు ముఖముపై చిరునవ్వు కనిపించేదని ప్రతి ఒక్కరు వ్రాశారు. విద్యార్థి దశలో కూడ స్నేహితులలో ఏదైనా అసంతృప్తి ఏర్పడినచో ఎల్లప్పుడు సంధి కుదుర్చేవారు. మనము అహ్మదీయులమైనందున ఒక సోదరుని కొరకు మనసులో ద్వేషము వుండకూడదని చెప్పేవారు. నేను కూడ వారిని ఎల్లప్పుడు నవ్వుతున్నట్లే చూశాను. ఖిలాఫత్ పట్ల అనంత విశ్వసనీయ సంబంధముండెను. నేనింతకు ముందు చెప్పినట్లు ఖిలాఫత్ పట్ల సంబంధము పెట్టుకోవాలని, ఉత్తరములు వ్రాయాలని మాకు సదా చెప్పేవారని పిల్లలు కూడ తెలిపారు.

క్రొత్తగా బైఅత్ చేసిన ఒకరు నారీష్ గారిట్లు తెలిపారు. నేను అహ్మదియేతరుల వివిధ మస్జిదులకు వెళ్ళి నిజమైన ఇస్లాంను అన్వేషించేవాడిని. నేను మౌలానా తాలిబ్ గారితో భేటి అయినప్పుడు నిదర్శనములు వినక ముందే నా మదిలో చాలా మంచి ప్రభావము పడడం మొదలయ్యెను. ఇదే కారణము వలన వారు తర్వాత బైఅత్ కూడ చేశారు. ఏదిఏమైనప్పటికి తాలిబ్ యాఖూబ్ గారు సమర్పణను ఎంతో మనస్ఫూర్తిగా నిర్వర్తించారు. ఎన్నడు ఎలాంటి సాకులు చెప్పలేదు. వర్తమాన ఖలీఫా ఎక్కడ నియమించినా పని చేయవలెనని అనేవారు. నన్ను పాకిస్తాన్‌లో నియమించి, తమ దేశమునకు వెళ్ళకూడదని నాకు చెప్పినా ఇందుకు నేను సిద్ధముగా వున్నాను. ఆచరణాత్మకముగా వారిందుకు సన్నాహాలు కూడ చేయడం మొదలు పెట్టారు. పాకిస్తాన్‌లో వున్నప్పుడు వారు పంజాబీ భాష కూడ నేర్చుకోవడం మొదలు పెట్టారు. ఎందుకనగా ఇక్కడ నియమించినచో పంజాబీ వ్యక్తులతో సంబంధములు ఏర్పడునని పంజాబీ నేర్చుకునేవారు. అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించుగాక! వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి భార్యాపిల్లలను రక్షించుగాక! వారి సత్కర్మలను వారు కొనసాగింతురు గాక!

రెండవ జనాజ గౌ॥ ఇంజనీర్ ఇఫ్తిఖార్ అలీ ఖురైషి గారిది. వీరు గతంలో మాజీ వకీలుల్ మాల్ సాలిస్, నాయిబ్ సదర్ మజ్లిస్ తహ్‌రీకె జదీద్‌గా కూడ వుండిరి. వీరికి అల్లాహ్ సుదీర్ఘ ఆయువు ప్రసాదించెను. జూన్ 3వ తేదీన 99 సంవత్సరముల వయసులో మృతి చెందారు. اناللهواناالیہراجعون ఇఫ్తిఖార్ అలీ గారి తండ్రి పేరు ముమ్తాజ్ అలీ ఖురైషి గారు. వీరు వృత్తిపరంగా వెటర్నరి వైద్యులు. ఇఫ్తిఖార్ అలీ గారు మీరఠ్, ఇండియాలో జన్మించారు. తమ సెకండరీ, హైయర్ ఎడ్యుకేషన్ మీరఠ్‌లోనే పూర్తి చేశారు. ఇప్పుడు విశ్వవిద్యాలయముగా మారిన థామ్సన్ ఇంజనీరింగ్ కళాశాల రుడ్కిలో ప్రవేశము పొందిరి. వీరు 1944 సం॥లో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. విద్యార్థి దశలోనే అహ్మదియ్య జమాఅత్‌లో చేరే అనుగ్రహము పొందారు. అప్పుడు వారి తండ్రి అహ్మదీ కాలేదు. కాని ఇఫ్తిఖార్ అహ్మద్ గారు స్వయంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములు చదివి, పరిశోధించి అహ్మదియ్యత్‌ను స్వీకరించు సత్కారము పొందారు. వీరికి అహ్మదియ్యత్ సందేశము వీరి మామయ్య (తండ్రి బావయ్య) ముఖ్తార్ ఖురైషీ గారి ద్వారా అహ్మదియ్యత్ సందేశము చేరినది. వీరి తండ్రి అనగా మామయ్య తండ్రి మున్షీ ఫయ్యాజ్ అలీ గారి ద్వారా. విద్యాభ్యాసం కొరకు అధికంగా ఇఫ్తిఖార్ అలీ గారు తమ పెద్దనాన్న తురాబ్ అలీ గారి వద్ద వుండేది. తురాబ్ అలీ గారు అప్పటికి అహ్మదీ కాలేదు. కాని ఇఫ్తిఖార్ ఖురైషీ గారు తమ తండ్రితో కలిసి తరచుగా సురాబ, మీరఠ్‌లో ఇఫ్తిఖార్ అలీ గారి పెద్దనాన్న వద్దనే

నివాసముండేవారు. ఖురైషీ ఇఫ్తిఖార్ అలీ గారికి వారి పెద్దల ద్వారా అహ్మదియ్యత్ లిటరేచర్ లభించేది. ఢిల్లీ జమాఅత్ కూడ చిన్న చిన్న కరపత్రములు ముద్రించేది. ఈ కరపత్రములను కూడ ఇఫ్తిఖార్ అలీ పఠించేవారు. ఇఫ్తిఖార్ అలీ గారు ఈ లిటరేచర్‌ను మొత్తం ప్రయాణములోనే చదివేవారు, అనంతరం తమ తండ్రి గారికి ఇచ్చేవారు. ఇఫ్తిఖార్ గారు థామ్సన్ కళాశాలలో ప్రవేశము పొందినప్పుడు వారి మామయ్య ముఖ్తార్ ఖురైషీ గారు క్రమం తప్పకుండా వివరంగా ఉత్తరముల ద్వారా అహ్మదియ్యత్ సందేశము పంపడం మొదలు పెట్టారు. ఇఫ్తిఖార్ అలీ గారు వివరంగా వాటికి సమాధానములు ఇచ్చేవారు. ఆ కాలములో కూడ వారికి తహజ్జుద్ చదివే, బాగా దుఆలు చేసే అవకాశము లభించినది. కాని మనసులో వ్యాకులత, ఆందోళన రగులుతుండెను. ఈ పరిస్థితిని వారొక సారి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని గారికి తెలిపి కొన్ని ప్రశ్నలు అడిగిరి. హుజూర్ సమాధానంగా ఇట్లు వ్రాసిరి. మీ ప్రశ్నలు సంక్షిప్తంగా వున్నను చాలా భావము కలిగి వున్నవి. కావున వీటికి ఉత్తరము ద్వారా సమాధానమిచ్చుట కష్టము. మీరు నా ఫలానా పుస్తకమును చదవండి. ఇఫ్తిఖార్ అలీ గారు ఆ పుస్తకము తమ మామయ్య ముఖ్తార్ అలీ గారి వద్ద తీసుకొని చదవడం మొదలు పెట్టిరి. పుస్తకము చదివిన కొద్దీ వారికి సమాధానములు లభించసాగాయి. కనుక నవంబర్ 1941 లో వారు ఉత్తరము ద్వారా బైఅత్ చేశారు. 1942 సం॥లో ఖాదియాన్ జల్సలో హాజరైరి. అప్పుడు ఖాదియాన్ పరిసరాలను చూసి చాలా ప్రభావితులైరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని గారి ఉపన్యాసములను కూడ వారు చాలా శ్రద్ధతో విన్నారు. అక్కడ మరల బైఅత్ చేశారు. ఈ విధంగా ప్రత్యక్షంగా కూడ బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. జల్స సాలానా ఖాదియాన్‌నకు ప్రతి సంవత్సరం వచ్చేవారు. ఇలా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని గారితో కూడ భేటి అయ్యే అవకాశము లభించేది. వారి మదిలో తలెత్తిన ప్రశ్నలను హుసూర్ గారితో అడిగి, సమాధానములు పొందేవారు. ఇలా విశ్వాసము, నమ్మకముతో తిరిగి వెళ్ళిపోయేవారు.

ఇండియలోనే వారు ప్రభుత్వ ఉద్యోగము మొదలు పెట్టిరి. పాకిస్తాన్ ఏర్పడేంత వరకు పని చేసిరి. 1951 సం॥లో ప్రస్థానము చేసిరి. అనంతరం పాకిస్తాన్‌లో నీటిపారుదల శాఖలో ఉద్యోగము చేసిరి. ప్రభుత్వ ఉద్యోగము చేస్తున్నప్పుడు వివిధ నగరములలో బదిలీ ఆయినారు. వారు చాలా నిజాయితితో పని చేశారు. జూనియర్ ఇంజనీర్ నుండి పైకి ఎదుగుతు చీఫ్ ఇంజనీర్ వరకు చేరుకొనిరి. ఒక సందర్భమున వారిని కొంత కాలము వరకు నీటిపారుదల శాఖలో పంజాబ్ ప్రభుత్వ కార్యదర్శిగా నియమించబడెను. ఇలా కార్యదర్శి వరకు వారు ప్రగతి చెందిరి. చాలా ఉన్నతమైన గౌరవనీయ పదవులలో తమ దేశము పాకిస్తాన్‌నకు సేవలందించు అనుగ్రహము పొందిరి. 1983 సం॥లో పదవి విరమణ పొందారు. అనంతరం వారు తమను తాము సమర్పించుకొనిరి. కాని అంతకుముందే 1980 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ స్పెయిన్‌లో పర్యటించిన తర్వాత వారు రబ్వా చేరుకొని ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అహ్మదియ్యా ఆర్కిటెక్ట్స్ ఏండ్ ఇంజనీర్స్‌ను స్థాపించిరి. దీనికి ఇఫ్తిఖార్ అహ్మద్ ఖురైషి గారిని మొదటి చైర్మన్‌గా నియమించిరి. అప్పుడు వీరు చీఫ్ ఇంజనీర్ పదవిలో వుండిరి. అనంతరం రిటైర్ అయినారు. పదవి విరమణ తర్వాత వీరు తమ జీవితమును సమర్పిస్తు దరఖాస్తు చేసుకొనిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ వీరి సమర్పణను ఆమోదించిరి. ఇలా 1983 సం॥లో వకీలుల్ మాల్ సాలిస్ తహ్‌రీకె జదీద్ బాధ్యత వీరికి అప్పగించబడినది. మొదట వీరు నియమించబడిరి. తర్వాత వీరు ఎన్నికవుతు వుండిరి. అనంతరం సుమారు 25 సం॥లు వీరు ఈ అసోసియేషన్‌కు కేంద్ర చైర్మన్ అధ్యక్షులుగా వుండిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె హయాంలో కూడ వీరికి చాలా సేవలందించు అనుగ్రహము లభించినది. బియూతుల్ హంద్ క్వార్టర్లు, రబ్వాలో జమాఅత్ భవనములను నిర్మించు అవకాశము లభించినది. నిర్మాణ విభాగానికి అధికారిగా కూడ వీరే వుండిరి. ఫజ్లె ఉమర్ ఆసుపత్రి, జామిఅహ్ అహ్మదియ్య, ఖిలాఫత్ గ్రంథాలయము మొదలగు వివిధ ప్రాజెక్టులకు వీరు చైర్మన్‌గా నియమితులైరి. డైరెక్టర్ ఫజ్లె ఉమర్ ఫౌండేషన్‌గా కూడ వీరు సేవలందించు అనుగ్రహము పొందారు. 2007వ సం॥లో నేను వీరిని నాయిబ్ సదర్ మజ్లిస్ తహ్‌రీకె జదీద్‌గా కూడ నియమించాను. చాలా నిజాయితి, శ్రమటోడ్చి సేవలందించేవారు. నాలుగు ఖలీఫాల కాలము వీరు చూశారు. ఎల్లప్పుడు ప్రతి చోట విధేయత, అభిమానము వీరిలో కనిపించినది. వీరు చాలా వరకు మౌనంగా వుండేవారు. ఎల్లప్పుడు పని మీదనే దృష్టి సారించే వారు. జీవిత సమర్పితునిగా 37 సం॥లు సేవలందించు అనుగ్రహము వీరికి లభించినది. చాలా నిస్వార్థ సేవలందించారు. నేను కూడ వీరితో కలిసి పని చేశాను. అల్లాహ్ తఆలా వీరికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలను ప్రసాదించెను. ఒక కుమారుడు ఆర్కిటెక్ట్‌గా వున్నాడు. ఒక కుమార్తె లేడీ డాక్టర్. అల్లాహ్ తఆలా వీరిని కరుణించి, క్షమించుగాక! వీరి పుణ్యములను వీరి సంతానము కొనసాగించుటకు అనుగ్రహించుగాక!

మూడవ జనాజ మౌల్వీ ఖుర్షీద్ హకీమ్ ఖుర్షీద్ అహ్మద్ గారి భార్య రజ్యా సుల్తానా గారిది. 81 సం॥ల వయసులో వీరు మృతి చెందారు. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు హజ్రత్ షేఖ్ అల్లాహ్ బఖ్ష్ గారి కుమార్తె. యవ్వన దశ నుండే నమాజులు, ఉపవాసములను ఖచ్చితంగా ఆచరించేవారు. జీవితాంతం సాదా, వినయపూర్వకంగా వుండిరి. అతిథి మర్యాదలు చాలా చేసేవారు. వీరి భర్త గౌ॥ హకీమ్ మౌల్వీ ఖుర్షీద్ అహ్మద్ గారు సదర్ ఉమూమిగా సేవలందించు చుండిరి. అప్పుడు వారి గృహములో సమావేశములు, మీటింగులు మొదలగునవి జరిగేవి. అప్పుడు ఆమె ప్రజలకు అతిథిమర్యాదలు చేసేవారు. గౌ॥ మౌల్వీ గారికి సుమారు రెండున్నర సంవత్సరములు దైవ మార్గములో ఖైదీగా వుండే భాగ్యము కలిగినది. భర్త లేని సమయమున వీరు ఎంతో సహనము, ధైర్యముతో కాలము గడిపిరి. ఇంతేకాక ప్రతి రోజు చాలా మందికి ఆహారము సిద్ధము చేయించి కారాగారమునకు పంపేవారు. చాలా మౌనంగా పుణ్యములు చేసేవారు. చాలా మంది బీద అమ్మాయిలకు వివాహములు చేయించారు. చాలా మంది బీద పిల్లలను పోషించారు. చాలా ప్రేమించేవారని మనవారే కాక ఇతరులు కూడ చెప్పుకుంటారు. వీరు వసియ్యత్ కూడ చేసి వుండిరి. తమకు జ్ఞాపకముగా ఒక కుమార్తె వున్నారు. అల్లాహ్ తఆలా వీరిని కూడ క్షమించి, కరుణించుగాక!

మరొక జనాజ ముహమ్మద్ మన్సూర్ అహ్మద్ గారి కుమారులైన గౌ॥ తాహిర్ అహ్మద్ నాయిబ్ నాజిర్ బైతుల్ మాల్ ఖాదియాన్ గారిది. వీరు 28 మే తేదీన కాలేయములో క్యాన్సర్ అయినందుకు 57 సం॥ల వయసులో నూర్ ఆసుపత్రి ఖాదియాన్‌లో మృతి చెందారు. اناللہواناالیہراجعون మృతులు హైద్రాబాద్ నివాసులు. జామిఅహ్ అహ్మదియ్యా ఖాదియాన్‌నుండి విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత సెప్టెంబర్ 1989 నుండి చివరి శ్వాస వరకు 2020 సం॥ మే నెల వరకు 31 సంవత్సరములు వివిధ శాఖలలో సేవలందించారు. ఈ కాలమంతా ఆర్థిక విభాగములోనే పని చేసే అవకాశము పొందారు. బైతుల్ మాల్ ఆమద్‌లో 7 సం॥లు, నజామత్ మాల్ వఖ్ఫె జదీద్‌లో 9 సంవత్సరములు ఇన్స్‌పెక్టర్‌గా, ఇన్స్‌పెక్టర్ బైతుల్ మాల్, తర్వాత నాయిబ్ నాజిమ్ మాల్ వఖ్ఫె జదీద్‌గా నాయిబ్ నాజిమ్ మాల్ వఖ్ఫె జదీద్‌గా మూడు సంవత్సరములు, నాజిమ్ మాల్ వఖ్ఫె జదీద్‌గా ఎనిమిది సంవత్సరములు, నాయిబ్ నాజిర్ బైతుల్ మాల్ ఆమద్‌గా రెండు సంవత్సరములు సేవలందించు అనుగ్రహము పొందారు. ఎంతో వినయ, సాదా స్వభావము, అందరితో కలిసి మెలిసి వుండే సంస్థ సేవకులు. భారత దేశములోని సుదూర ప్రాంతాలలో పర్యటించారు. ధన త్యాగము గురించి ప్రజలకు తెలియజేసి, వారిని ధన త్యాగములో చేర్పించారు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఆయా పర్యటనల వలన వఖ్ఫె జదీద్ ఆర్థిక బడ్జెట్‌లో చాలా పెరుగుదల అయినది. మృతులు వసియ్యత్ చేసి వుండిరి. వీరి వెనుక ఇద్దరు వృద్ధ తల్లిదండ్రులు, భార్య,

ఇద్దరు కుమారులు వున్నారు. మృతులు మౌలానా ముహమ్మద్ కరీముద్దీన్ షాహిద్ సదర్ ఖజా బోర్డు ఖాదియాన్ పెద్దల్లుడు, ఇన్ఆమ్ ఘోరి గారు నాజిర్ ఆలా ఖాదియాన్ గారి మామ వరుస సోదరులు. వీరి ఒక సోదరుడు సంస్థ మురబ్బిగా వున్నారు. అల్లాహ్ తఆలా వీరిని క్షమించి, కరుణించు గాక! పిల్లలను రక్షించుగాక!

మరో జనాజ మిర్జా ఖలీల్ అహ్మద్ బేగ్ ఉపాధ్యాయులు ఇంటర్నేషనల్ జామిఅహ్ ఘానా గారి కుమారులైన చిరంజీవి అఖీల్ అహ్మద్‌ది. అఖీల్ అహ్మద్ పాకిస్తాన్ వెళ్ళి వుండెను. అక్కడ Yolk sac tumer అని తేలినది. కొద్ది పాటి అనారోగ్యము తర్వాత 13 సం॥ల వయసులో మృతి చెందెను. బాల్యము నుండే సామూహిక నమాజులు సలుపేవాడు, తన కంటే చిన్న సోదరులను చూసుకునేవాడు, చాలా పుణ్యాత్ముడు, విధేయుడైన బాలుడు. మదర్సతుల్ హిఫ్జ్ ఘానా నుండి 6 భాగములు కంఠస్తం చేసే అనుగ్రహము కూడ పొందెను. వీరి వెనుక తల్లిదండ్రులతో పాటు ఇద్దరు సోదరీమణులు అనగా అదీలా, షకీలా వున్నారు. వీరిద్దరు వఖ్ఫే నౌలో చేరారు. వీరి తండ్రి మిర్జా ఖలీల్ బేగ్ ఇంటర్నేషనల్ జామిఅహ్ అహ్మదియ్య ఘానాలో సేవలందించు అనుగ్రహము పొందుతున్నారు. జామిఅహ్‌లో వున్న మరో ఉపాధ్యాయులు నసీర్ అహ్మద్ గారు ఘానా నుండి ఇట్లు వ్రాసిరి. అకీల్ అహ్మద్ ఎంతో ఆదరణ, మంచి వ్యక్తిత్వము కలిగి వుండెను. అతని నవ్వుతున్న, కలకలాడుతున్న ముఖము ఎల్లప్పుడు గుర్తుండును. చాలా అమాయకుడైన, విధేయుడైన బాలుడు. సామూహిక నమాజ్‌నకు అలవాటు పడడంతో పాటు పవిత్ర ఖుర్ఆన్ పట్ల అమితాసక్తి కలిగి వుండెను. తన పాఠశాల విద్యతో పాటు పవిత్ర ఖుర్ఆన్ కూడ కంఠస్తం చేసెను. ప్రతి రోజు మఘ్రిబ్ నమాజ్ తర్వాత భోజనము చేసి మస్జిదునకు వెళ్ళి తన పాఠము కంఠస్తం చేసేవాడు. పాఠశాల చదువు పూర్తి చేసుకొని పవిత్ర ఖుర్ఆన్‌లోని కొంత భాగము కంఠస్తం చేసి నిద్రకు ఉపక్రమించేవాడు. పెద్దగైన తర్వాత నేను జమాఅత్ మురబ్బి అయి జమాఅత్ సేవ చేస్తానని అనేవాడు. అల్లాహ్ తఆలా ఇతని స్థాయి అంతస్థులను కూడ పెంచుగాక! తల్లిదండ్రులు, సోదరీమణులు ఈ బాధను భరించే శక్తి పొందుదురు గాక!

ఈ రోజులలో ప్రత్యక్ష జనాజాలు ఇక్కడికి రావు. చాలా మంది జానాజ చదివించాలని మనవి చేస్తారు. జుమాలో వారి జనాజాలు చదివించలేము. ఎందుకనగా కేవలం పేర్లు చదువుటకు కూడ చాలా సమయము పడుతుంది. అందుకే కొందరి జనాజా నేను చదివిస్తాను. సాధారణంగా ఇతరుల విన్నపములు కూడ వస్తుంటాయి. కాని నేను వారి పేర్లు చెప్పకుండానే జానాజా చదివిస్తాను. అందులో వారు కూడ వుంటారు. అల్లాహ్ తఆలా వీరందరితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! జనాజా చదివించాలని మనవి చేసిన వారందరి సంబంధీకులకు ఓర్పు, సహనము ప్రసాదించుగాక! వారి పుణ్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక! కావున జుమా తర్వాత నేను వీరందరి పరోక్ష జనాజ చదివింతును. అన్‌షాఅల్లాహ్.

---

**(1వ పేజి తరువాత)**

(1వ పేజి తరువాత)

**విశ్లేషణ:** ఈ సూక్తిలో పేర్కొనబడిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణములను కేవలం వారి ఉనికి వరకే పరిమితం చేయకుండా వెంటనే **"వల్లజీన మ అఉ"** అని పేర్కొనుచు వారి (స) సుగుణాలు వారిని అనుసరించు వారికి కూడ సంక్రమించునని తెలుపడం జరిగినది. ఆ ప్రత్యేకతలలో మొదటి ప్రత్యేకత **" అషిద్దాహు అలల్ కుఫ్ఫారి"** అనగా తమ కఠినత్వం వలన అవిశ్వాసుల పట్ల క్రూరముగా వ్యవహరించెదరని దీని అర్థం కాదు. కేవలం అవిశ్వాసుల ప్రభావం నుండి కాపాడబడుటకు పటిష్టము చేయబడినారని అర్థం.

(ఫతహ్: 30)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఔనత్యాన్ని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బోధనలు:

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుబంధములో ఇట్లు తెల్పిరి: " ఈ వ్యాస మంతయు అబూతాలిబ్ ఘట్టముగా పుస్తకాలలో పొందుపర్చ బడినప్పటికి నేను పైన తెల్పిన అంశం మాత్రం అల్లాహ్ తాలా ఈ విధేయుడి హృదయములో అవతరింప జేసినటువంటి సువార్తవాణి పంక్తులు. కేవలం వివరించి చెప్పుటకు మాత్రమే ఈ విధేయుడు అక్కడక్కడ కొన్ని పదాలను ఉపయోగించడం జరిగింది. ఈ సువార్త వాణి పంక్తుల ద్వారా అబూతాలిబ్ యొక్క సానుభూతి, మనస్తత్వం బహిర్గతమవుతుంది. కాని ఈ సానుభూతి కూడ ప్రవక్తృత్వ కిరణాలను, పటిష్ట సంకేతాలను చూసిన తరువాతయే జన్మించినదని పూర్తి నమ్మకంతో చెప్పగలము. మన ప్రియతమ నాయకులు, అధికారులు సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితంలోని అధిక భాగంను, అనగా 40 సంవత్సరాల వయస్సు వరకు నిరాధారముగా, ఆవేధన భరితముగా, నిస్సహాయక స్థితిలో గడిపిరి. ఆ ఒంటరి జీవితంలో ఏ సమీప బంధువు గాని, దూరపు బంధువు గాని వారి హక్కును తీర్చుటకు ప్రయత్నించలేదు. చివరికి ఆ ఆధ్యాత్మిక చక్రవర్తి బాల్యంలో ఒక అనాథ బాలునిగా ఆటవిక జాతుల, సంచార జాతుల మహిళలకు అప్పగించబడిరి. ఆ నిస్సహాయా, నిరుపేద స్థితిలోనే ఆ నాయకుడు బాల్యంను గడిపినాడు. కొంత అవగాహన వయస్సు రాగానే ఆ ఆటవిక, సంచార జాతుల మహిళలు అనాథ బాలుడి వలే మేకలను మేపుకరావడం కోసం సర్వలోకాల అధికారిని పంపేవారు. ఆ దుర్భర రోజులలో కొన్ని ధాన్యపు గింజలు, మేక పాలు తప్ప వారికి అహారముగా మరేమి లభించేది కాదు. అంతేగాకా వారు యుక్తవయస్సుకు చేరుకున్న తరువాత అందరికన్న అందముగా, అకర్షణీయముగా ఉన్నాకూడ ఏ బంధువు వారికి తమ కూతురునిచ్చి వివాహం చేయుటకు ముందుకు రాలేదు. 25 సంవత్సరాల వయస్సుకు చేరుకున్న తరువాత దేవుని దయాకరుణల వలన అనుకోకుండా మక్కాకు చెందిన ఒక ధనిక వింతతురాలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వివాహమాడుటకు ముందుకు వచ్చి వివాహం చేసుకున్నది. నిజానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన్నలు అబూతాలిబ్, హంజ, అబ్బాస్ వంటి పేరు ప్రఖ్యాతలు గల వ్యక్తులు ఉన్నాకూడ, అన్నింటిని మించి అబూతాలిబ్ మక్కా అధికారుల సభ్యుడు, తమ జాతికి నాయకుడు, ప్రాపంచిక భోగభాగ్యాలు, సిరిసంపదలను అనంతముగా నిలువ చేసుకున్న వారు, అంతటి ధనిక కుటుంబమైనా కూడ బాల్యంలో కష్టాలను, ఆకలిని భరించవలసి వచ్చింది. చివరికి ఆటవిక ప్రజల మేకల కాపరిగా ఉండవలసి పరిస్థితి ఏర్పడింది. వారి బాధాకరమైన స్థితిని చూసి ఎవరికి కూడ ఒక్క చుక్క కన్నీరు రాలేదు. చివరికి వారు యుక్తవయస్సుకు చేరుకున్న తరువాత కూడ ఏ పినతండ్రికి కూడ మనము కూడ తండ్రి లాంటి వారమే కదా!, ఒక మంచి సంబంధం చూసి వివాహం చేద్దాం అనే ఆలోచన కూడ రాలేదు. వాస్తవానికి వారి గృహాలలో, వారి బంధువుల గృహాలలో చాలా మంది అమ్మాయిలు ఉన్నారు. కావున ఇక్కడ సహజంగా తలెత్తు ప్రశ్న ఏమిటనగా, ఎందుకు వారు అంటి ముట్టనట్లుగా, ఏమాత్రం పట్టించుకోనట్లుగా ఉన్నారు. అందుకు సరైన సమాధానం వారు మన ప్రియతమ నాయకుడిని, అధికారిని సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక అనాథగానే భావించారు. వీరి(స) తండ్రి లేడు, తల్లి లేదు. ఏలాంటి సామాగ్రిలేదు, కనీస అవసరాలు తీర్చు వసతులు లేవు, చేతిలో చిల్లి గవ్వలేదు. ఇలాంటి కష్టజీవిపై సానుభూతి చూపించినచో ఏం ప్రయోజనం కలుగును. వారి (స) అల్లుడిగా స్వీకరించడమనగా తమ కూతురి జీవితాన్ని నాశనం చేసుకోవడమనే భావించేవారు. కాని వారు ఒక రాజపుత్రులు, ఆధ్యాత్మిక చక్రవర్తుల నాయకుడు, వీరికే ప్రపంచ సంపదలకు చెందిన అన్ని తాళపు చెవిలు ఇవ్వబడ్డాయని ఎవరు గుర్తించలేకపోయారు. "

**(ఇజాలే అవ్‌హాం అనుబంధం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 110)**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 29 OCT 2020 Issue No. 44.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమకు తాముగా " మానవ జాతి సేవకుడిగా" ప్రకటించుకొనెను. కాని ఇక్కడ తెలుసుకోవలసిన విషయమేమనగా, వారు ఆధ్యాత్మిక పరమైన మానవ జాతి సేవకులు మాత్రమే. అయినా కూడ మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బాహ్యముగా కూడ మానవ జాతికి సేవ జేయడంను చూసాము. అంతేగాకా వారు (అ) ఏర్పాటు చేసిన సమాజం గత 125 సంవత్సాలుగా మానవ జాతికి ఆధ్యాత్మికము గానే కాకుండా బాహ్యా సేవలో నిమగ్నమవడంను కూడ మనము చూస్తున్నాము. కాని వాస్తవానికి వారి స్థాయి, గౌరవం ప్రకారం వారి(అ)ని ఆధ్యాత్మిక సేవకులనే చెప్పుకోవచ్చును. హదీస్‌లలో కూడ ఈ విషయమును గూర్చి తెల్పుచూ ఇలా గలదు. **యుఫీజుల్ మాల హత్తా లా యఖ్బలుహు అహదున్** ( బుఖారి, కితాబుల్ అన్బియా, బాబ్ నుజూలె ఈసా ఇబ్నే మరియం) అనగా రావలసిన మసీహ్ సంపదను పంచిపెట్టును, కాని దానిని స్వీకరించు వారెవ్వరు ఉండరు. ఒకవేళ ఆధ్యాత్మిక సంపదను ఇక్కడ భావించుకున్నప్పుడే ఈ భవిష్యవాణి ఎంతో వైభవముగా పూర్తి అవుతుంది. ఎందుకనగా సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనంత ఆధ్యాత్మిక సంపదను పంచిపెట్టెను, కాని ప్రాపంచీకులు ఆ సంపదను స్వీకరించుటకు తిరస్కరించిరి. ఒకవేళ ప్రాపంచిక సంపదను భావించుకున్నచో ఈ భవిష్యవాణి సంపూర్ణముగా పూర్తిగాదని తెలుస్తుంది. ఎందుకనగా మౌల్వీలు సంపదను పొందుటకు ఆకాశ మార్గాల కోసం ఎదురు చూస్తున్నారు. పైగా మసీహ్ ఎప్పుడు ఆకాశం నుండి వచ్చును, ఎప్పుడు సంపదను పంచిపెట్టును అని వేచి ఉన్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపిరి:

"మన మౌల్వీలలో అధికులకు తీరని ద్రోహం చేకూరింది. మహ్దీ చేయు యుద్ధాల వలన లభించే సంపద నుండి తాము నిల్వ చేయ లేనంతగా చాలా ధనము వారి చే జిక్కుననే ఆలోచనలలో ఉండిరి. వాస్తవానికి ఈ దేశ మౌల్వీల ఆర్థిక పరిస్థితులను చూసినచో వారు క్షీణ దశలో ఉన్నారు. ఈ కారణం చేతనే మౌల్వీలు కూడ తమ కోరికలనును నెరవేర్చు వారికి భోగభాగ్యాలను కల్పించు నటువంటి మహ్దీ కోసం పడిగాపులు కాస్తున్నారు. కావున అలాంటి మహ్దీని ఎవ్వరు వ్యతిరేకించిన ఈ మౌల్వీలు వారికి శత్రువులవు తున్నారు. వెంటనే అట్టి వారిని కాఫిర్లు (వ్యతిరేకులు) అని నిర్ధారిస్తున్నారు. వారిని ఇస్లాం నుండి బహిష్కరిస్తున్నారు. ఈ కారణం చేతనే వారి దృష్టిలో నేను కాఫిర్ గా నిలిచాను. ఎందుకనగా ఇలాంటి రక్తపు మహ్దీ మరియు రక్తపు మసీహ్ అవతరించుననే అభిమతాన్ని నేను తిరస్కరిస్తున్నాను. పైగా ఇలాంటి నిరాధార మైనటు వంటి అభిమతాలను ద్వేషిస్తాను, వ్యతిరేకిస్తాను. " **(మసీహ్ హిందుస్తాన్ మే, రూహానీ ఖజాయిన్, సంపుటి 15, పుట 12)**

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా తెల్పిరి:

" మీ అభిమతం ప్రకారం, మీ కల్పిత మసీహ్ మౌవూద్ బహిర్గతమై వ్యతిరేకులందరిని హత మార్చును, వారి సంపదను మీలో పంచిపెట్టును. మీ కోరికలన్నింటిని నెరవేర్చును. కాని నేను మాత్రం ఈ ప్రాపంచిక దుష్ట ధనములో మిమ్ములను తూల లాడించుటకు, మరియు మీ కోరికలన్నింటిని తీర్చుటకు మార్గాలను తెరచుటకు రాలేదు. నేటి ప్రాపంచిక జీవితం నుండి కూడ కొంత వరకు మిమ్ములను దూరంగా ఉంచుతూ దైవం వైపు మీ ఆసక్తిని పెంచుటకు మాత్రమే నేను వచ్చాను. వాస్తవానికి నేను రావడం వలన మీకు చాలా పెద్ద నష్టం జరిగింది. ఒక రకముగా చెప్పదలచినచో 1300ల సంవత్సరాల నుండి ఎదురు చూసిన ధన సంపద, కోరికలు అన్ని నెలమట్ట మయెను. లేదా కోట్లాది రూపాయల నష్టము వాటిల్లిందని సూటిగా చెప్పుకోవచ్చును. " (తర్యాఖుల్ ఖులూబ్, రూహానీ ఖజాయిన్, సంపుటి 15, పుట 159).

ఇస్లాం ఆధ్యాత్మిక జీవన ప్రగతి కొరకు ధన, మాన, ప్రాణ త్యాగాన్ని కూడ కోరుకుంటుంది. ఈ విషయమును అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. **ఇన్నల్లాహ అష్తర మినల్ మోమినీన అన్ ఫుసహుం వ అమ్ వాలుహుం బి అన్నలహుముల్ జన్నతి.** (తోబా:112).

అల్లాహ్ తాలా విశ్వాసుల నుండి వారి ధనమును, వారి ప్రాణాలను స్వర్గంనకు బదులుగా కొనుగోలు చేసినాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఇస్లాం కోసం, లేదా ఆధ్యాత్మిక జీవన ప్రగతికోసం లేక్క లేనన్ని ప్రాణాలను, లెక్క లేనంత సంపదను త్యాగం చేసిరి. వాస్తవానికి నిజమైన, శాశ్వతమైన జీవితము కేవలం పరలోక జీవితమే. ఆ జీవితం ముందు ఈ ప్రాపంచిక ధనము, సంపద నిరార్థకమే అవుతుంది. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలిపెను. **వ ఇన్న ద్దారల్ ఆఖిరత లహియల్ హయవను లౌ కాను యఅలమూన్** అనగా పరలోక జీవితమే నిజమైన జీవితము. ఈ సత్యాన్ని వారు గ్రహించినచో ఎంత బాగుండును. మరల ఇట్లు తెలిపెను. **బల్ తుఅసిరూనల్ హయాత ద్దునియా వల్ ఆఖిరతు ఖైరుల్ వ అబ్ఖా.** మీరు ప్రాపంచిక జీవితమునకు ప్రాముఖ్యతను ఇచ్చెదరు, వాస్తవానికి పరలోక జీవితమే ఉత్తమమైనది, శాశ్వతమైనది. దేవుని సందేశహరులు, అవతారులు అన్యారాధనను, అవిశ్వాసపు ఆలోచనలను, తప్పుడు సిద్ధాంతాలను, దుష్ట ఆలోచనలను అంత మొందించి, మానవ జాతి అనుబంధాన్ని అల్లాహ్ తాలాతో జోడించి, పరలోక ప్రయాణమును సులభముగా, సౌకర్యవంతముగా చేయుట కొరకే వస్తుంటారు. ఈ కారణం చేతనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమకు తాము మానవ జాతి సేవకునిగా ప్రకటించుకొనిరి.

వారు (అ) ఆధ్యాత్మిక పరంగా మానవ జాతికి ఎలాంటి సేవ చేశారు అనే అంశం ముగిసిపోలేనిది. ఈ క్రింద నేను వారి (అ) సేవలలోని ముఖ్యమైన కొన్ని అంశంలను గూర్చి వివరించెదను. వారు (అ) తమ ప్రియతమ నాయకుడు సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్లఫా సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ప్రతి రూపములో ప్రపంచమంతటికి మరియు మానవ జాతి అంతటికి అవతరించారు. వారు (అ) ఇస్లాం ధర్మములో చోటు చేసుకున్నటు వంటి తప్పుడు సిద్ధాంతాలు, తప్పుడు ఆచారములు, అలవాట్లు, పద్ధతులను సంస్కరించుటకు వచ్చినట్లే ఇతర ధర్మాల యొక్క తప్పుడు సిద్ధాంతాలను వారిపై బహిర్గతము చేసెను. ఆపై ఎంతో ప్రేమగా, స్వచ్ఛమైన సానుభూతితో వారిని సన్మార్గము వైపు ఆహ్వానించిరి.

**నూరుల్ ఇస్లాం**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz